తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
25 జులై 2025
పేజీలు : 8
Follow :



# అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలి..

**నిబద్ధత.. క్రమశిక్షణ.. అనుభవంతో విధి నిర్వహణ చేయాలి..**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
శాంతి భద్రతల, నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ అధికారులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో అనుభవం, నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు.నేరా సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు కమిషనరేట్ కార్యాలయములో అర్ద వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గారు ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ద పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తుకు సిద్ధంగా ఉండాలి. ఇతర కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అనవసరమైన ఇష్యూ లలో ఎవ్వరిని పోలీస్ స్టేషన్ కు పిలిపించకూడదు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్పక వీడియోగ్రాఫి తప్పక చేపించాలన్నారు. ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నేరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో పోలీసు అధికారులు ఎ.భాస్కర్, కరుణాకర్, సి.రాజు, మల్లారెడ్డి, ఆర్.ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, శ్రీనివాస్, ప్రతాప్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సీఐలు, వివిధ వింగ్స్ ఇన్‌స్పెక్టర్‌లు, సిసి హరీష్ పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి** 5లో

# పచ్చదనం పెంపొందించడంలో భాగస్వాములు కావాలి..

**ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్..**

వార్తా 14లో



# ఎరువులు పక్కదారి పట్టకుండా పర్యవేక్షించాలి

**○నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ○సిరికొండలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 24(జనంసాక్షి) :**
జిల్లాలో ఎరువులు పక్కదారి పట్టకుండా సంబంధిత అధికారులు పక్కాగా పర్యవేక్షణ చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల, పీఏసీఎస్ ఎరువుల గిడ్డంగి, తహసీల్ కార్యాలయాలలో సుడిగాలి పర్యటన చేశారు. అదేవిదంగా స్థానికంగా లబ్ధిదారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతేకాకుండా డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాన్ని సైతం సందర్శించిన కలెక్టర్, ఇండ్లు అర్హులైన వారికి కేటాయించేలా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. హాజరు పట్టిక ప్రకారం వైద్యాధికారి, సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించారు. పీ.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మిగతా 9లో



# కేటీఆర్ కు బర్త్ డే విషెస్ తెలిపిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**ఆర్మూర్, జూలై 24 (జనంసాక్షి):**
కేటీఆర్ జన్మదినం వేడుకగా తెలంగాణ భవన్ లో కేటీఆర్ ని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి బర్త్ డే విషెస్ తెలిపారు.రాష్ట్ర ప్రజలకి సేవ చేయాలన్న సంకల్పం కేటీఆర్ లో మరింత పెరగాలని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.భగవంతుడి దీవెనలతో కేటీఆర్ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో,సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని జీవన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసీఆర్ బాటలోనే కేటీఆర్ అడుగులు వేస్తూ,తెలంగాణ ప్రజల పక్షాన నిలుస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని జీవన్ రెడ్డి మండిపడ్డారు.

## హైస్కూల్లో కిచెన్ గార్డెన్‌ను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ తిరుపతి



**రుద్రంగి జూలై 24 (జనంసాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలో గురువారం స్థానిక జెడ్పి ఎస్.ఎస్ హైస్కూల్లో కిచెన్ గార్డెన్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాఠశాలలోనే కూరగాయలను పండించడం అభినందనీయమని అన్నారు. కిచెన్ గార్డెన్‌లో పండించే కూరగాయలు ఎలాంటి రసాయనిక ఎరువులు వేయకుండా ప్రకృతి పరంగా పండించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పౌష్టికాహారం విద్యార్థులకు అందించి వారి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమములో ఎంపీడీవో నటరాజు,ఎంపీఒ రాజేశ్వర్ గౌడ్,హెచ్. ఎం సమ్మిరెడ్డి,మండల డాక్టర్ సురేష్ కుమార్, ఏఓ ప్రియదర్శిని, ఏం. ఈ. ఓ రామకృష్ణ, కార్యదర్శి రామదాసు,ఉపాధ్యాయులు గడప వేణు,,సతీష్,రాజారెడ్డి ,ఉపాధ్యాయురాలు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



**పిట్లం,జూలై24,(జనంసాక్షి) :** మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి సమీపంలో గల శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ సంరక్షకుడు తేజ స్వామి తెలిపారు.ఉదయం రుద్ర హెూమం,మధ్యాహ్నం హారతి కార్యక్రమం అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి సురేష్ శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 24 (జనంసాక్షి) :** రోటరీ క్లబ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సహకారంతో కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో స్థానిక కళాభారతి ఆడిటోరియంలో ఈనెల 26.శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచితముగా మహిళలకు మరియు పురుషులకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారని మరియు కిమ్స్ హాస్పిటల్ డాక్టర్స్ బృందంచే సుమారుగా 17100 రూపాయల విలువగల క్యాన్సర్ టెస్టులు ఉచితంగా చేయబడుతాయని ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ మధు దేవరశెట్టి,అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ యం. జైపాల్ రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ అరవింద్, డాక్టర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి గురువారం తెలిపారు.ఈ విషయమును కామారెడ్డి జిల్లా ప్రజలకు, ఉద్యోగస్తులు వ్యాపారస్తులు, మహిళలు సోషల్ ఆర్గనైజేషన్ టీమ్స్ మరియు సమాజం పట్ల బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ హెల్త్ క్యాంపు గురించి తెలుపాలని రోటరీ ప్రెసిడెంట్ వై. శంకర్, సెక్రెటరీ ఎస్. కృష్ణ హరి, ట్రెజరీ వెంకట రమణ, నాగభూషణం, దత్తాత్రి తెలిపారు.

### కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి

## సహాయనిది చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24 (జనంసాక్షి) :** కామారెడ్డి పట్టణం, మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు గురువారం స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు





**ముస్తాబాద్ జులై 24 (జనంసాక్షి) :** ముస్తాబాద్ మండల కేంద్రంలోని 22 గ్రామాలలో కేటీఆర్ 48వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ దావఖానలో బిడ్డలకు జన్మనిచ్చిన 61 మందికి కేసీఆర్ కిట్టు అందించడం జరిగింది, నిరుపేదలకు స్వీట్లు అల్పాహారం అందించారు, వివిధ గ్రామాలతో పాటు ముస్తాబాద్ పట్టణంలో పట్టణ శాఖ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ముస్తాబాద్ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, మాజీవాడు సభ్యులు పల్లె సత్యం హెూటల్ నిర్వాకులు ఉదయం పూట నిరుపేదలకు టిఫిన్స్ అందించారు,తెలంగాణ చౌరస్తాలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున కేక్ కట్ చేసి ,టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల గోపాల్ రావు ట్లాడుతూ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం నిరుపేదలకు గిఫ్ట ఏ స్మైల్‌లో భాగంగా పిల్లలకు సైకిల్ ,వికలాంగులకు స్కూటీ, నిరుపేదలకు దుస్తుల పంపిణీ, దుప్పట్లు వంట సామాగ్రి, ఏదో ఒక రూపకంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు పూర్తి చేసుకొని నిరుపేదలకు సేవలు అందిస్తుంది, రాష్ట్రవ్యాప్తంగా ఈప్పటికి రాష్ట్ర ప్రజలు కేటీఆర్ చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటున్నారు, అన్నారు రైతులు విద్యార్థులు యువకులు మహిళలు బిఆర్ఎస్ పార్టీ చేసిన సేవలు మర్చిపోలేరు మహిళలు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**రాయికల్ :** రాయికల్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను రాయికల్ మండల, పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంగడి బజార్లో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం సాధించడంలో సీఎం కేసీఆర్ ప్రముఖ పాత్ర వహించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. పది సంవత్సరాలపాటు రాష్ట్రానికి సీఎం కేసీఆర్ చేసిన సేవలు గొప్పవన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారని పేర్కొన్నారు. పాల్గొన్నారు.

**గంభీరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా మండల కేంద్రంలోనీ రామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తెలంగా ణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలవేసి అమరవీరుల స్థూపం వద్ద టపాకాయలు కాల్చారు ప్రధాన రహదారి వెంబడి డబ్బు చప్పులతో గాయత్రి ఫంక్షన్ హాల్‌కు చేరుకుని గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా కేసీఆర్ కిట్టును కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు అందించారు అనంతరం గోరంటాల గ్రామంలో సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం



• నాగరాజ్ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మరో మైలు రాయిని అధిగమించి సరికొత్త రికార్డు నెలకొల్పిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అధికారంలోకి రాగానే ప్రజాపాలనలో 2023 డిసెంబర్ 9న మహాలక్ష్మి పేరిట మహిళల కోసం ప్రారంభించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం కింద గత 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది మహిళలు జీరో టికెట్ తో ప్రయాణించడం ప్రజా ప్రభుత్వంలో పనితీరుకు నిదర్శనమన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు ప్రజా ప్రభుత్వం బస్సులను కొనుగోలు చేసిందని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, స్కూల్ యూనిఫాంలు కుట్టుపని , ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, సోలార్ కేంద్రాలు , భీమా సౌకర్యం, పెట్రోల్ పంపులు , రైస్ మిల్లులు ఎన్నో పథకాలు మహిళల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టడం వారు ఆర్థికంగా ఎదిగేందుకు దోహద పడుతుందన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందన్నారు.దివంగత నేత మాజీ సీఎం వైఎస్సార్ హయాంలో పావలా వడ్డీకి రుణాలు అందించారని గుర్తు చేశారు. ఎప్పుడు ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు మేలు జరుగుతుందని, మళ్ళీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలనలో మహిళ సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి,మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులకు 2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలనీ, పది రకాల పంటలకు వరిధాన్యం, మొక్కజొన్న, కందులు, సోయాబీన్స్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరుకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలనీ, రైతులకు ప్రతి ఎకరానికి పదిహేనువేల రూపాయలు ప్రతి సంవత్సరానికి రైతు భరోస చెల్లిచాలనీ, రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమాను అమలు చేయాలనీ, నకిలి విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకొనుటకు ప్రతి జిల్లాలో ఒక పోలీస్ స్థాయిలో అధికారి స్థాయిలో విజిలెన్స్ లో మానిటేరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలనీ,సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందించాలని డిమాండ్ చేశారు. అలాగే పండ్ల తోటల రైతులను ఆదుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు గంగారెడ్డి, మహిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బీజేపీ నాయకులు నరేందర్ రెడ్డి, లింగారావు, రవీందర్, రాజ గోపాల్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బిజెపికు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం

**చొప్పదండి ,జూలై 24( జనంసాక్షి ):** రాను న్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించి బిజెపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు .చొప్పదండి పట్టణంలో బిజెపి మండల అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో చొప్పదండిలో కాంగ్రెస్కు ఒక ఎంపిటిసి స్థానం, టిఆర్ఎస్ కు రెండు ఎంపీటీసీ స్థానాలు, బిజెపికి నాలుగు ఎంపీటీసీ స్థానాలు వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్థానిక పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ విశేషమైనటువంటి సేవా కార్యక్రమాల ద్వారా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేశారని ,రిజర్వేషన్లు ఏది వచ్చినప్పటికీ కమలం పువ్వు గుర్తును గెలిపించడానికి కార్యకర్తలు ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆయన ఉద్బోధించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పదండి మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమలాపూర్ మాజీ ఎంపీటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల



లక్ష్మీనారాయణ , తాజా మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్, తాజా మాజీ సర్పంచులు గుంట రవి , తిరుపతిరెడ్డి, గుడిపాట సురేష్, స్థానిక సంస్థల జడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, సీనియర్ నాయకులు మొగిలి సారయ్య, కిట్టు గౌడ్, ఊకంటీ నరసింహారెడ్డి , మొహమ్మద్ రఫీ, మల్లారెడ్డి, సంపత్, తాటికొండ కుమార్, పెద్ది వీరేశం, ముద్దం చందు, ఎడ్ల సురేష్, వెంకటేష్, దయ్యాల శేఖర్, కుక్కల అంజయ్య, ధామెర మధుసూదన్ రెడ్డి, జక్కుల అంజయ్య, మహేష్, శంకర్, రాజేందర్, విటల్, పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్‌పై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం



**నాగిరెడ్డిపేట,జూలై 24 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ పంచాయతీ కార్యదర్శులతో ఓటర్ లిస్ట్ విలీనంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్ లిస్టులో ఎలాంటి తప్పులు లేకుండా పంచాయతీ వార్డులను సక్రమంగా విభజించి ఏవార్డు ఓటర్ను అవార్డులో విలీనం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకత్వం కృషి చేయాలి

**నాగిరెడ్డిపేట,జులై 24 (జనంసాక్షి):** త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించడానికి కాంగ్రెస్ పార్టీ యువత నాయకత్వం కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు తెలపడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామాలలో వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించాలని ఎంపీటీసీ,జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవడానికి కార్యకర్తలను నాయకులను సమయాతం చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ విజయానికి యువ నాయకత్వం కృషి ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,తాండూరు సొసైటీ చైర్మన్ ఆకిటి గంగారె



డ్డి,నాయకులు మురళి గౌడ్,సుధాకర్,బాల్రెడ్డి, ఫారుక్,లక్ష్మణ్,గులాబ్ హుస్సేన్,సంజీవులు,మధు, నారాయణ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, షాహిద్ పాష,ప్రభు గౌడ్, ఇమామ్,సురేందర్ గౌడ్,సాయ గౌడ్,సురేందర్ గౌడ్,శ్రీరామ్ గౌడ్, హైమద్ పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఏఆర్ కానిస్టేబుల్

- జి. సాయిలుకు ఎస్పీ అభినందనలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 24 (జనంసాక్షి) :** ఏఆర్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ జి. సాయిలు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆయనను అభినందించి, పదోన్నతి చిహ్నాలను స్వయంగా అలంకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతులు ఉద్యోగ బాధ్యతను పెంచడమే కాకుండా, కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు.ప్రజలకు నిజాయితీగా, నిబద్ధతతో సేవలందించే పోలీస్ సిబ్బందికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు.

## తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయులు



**వేములవాడ గ్రామీణం, జూలై 24 (జనంసాక్షి):** ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలంటూ యుఎస్ పిసి(ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ) ఆధ్వర్యంలో గురువారం వేములవాడ గ్రామీణ తహసీల్దార్ అబుబాకర్‌కు భోజన విరామ సమయంలో వినతిపత్రాన్ని అందజేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని తదితర సమస్యలు పరిష్కరించాలంటూ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు బూర సదానందం, బొజ్జ కృష్ణ, పర్వతి తిరుపతి, చకినాల రామచంద్రం, శ్రీరామోజు శ్రీనివాస్, రజనీరాణి, హరికృష్ణ, సత్యనారాయణ, వికృతి లక్ష్మీనారాయణ, రాజు, వెంకటేశం, కిషన్, అమరేశ్వరి, రజిత, కళాపల్లవి, శ్రీలత, మాధవి, నీరజ పాల్గొన్నారు.

# ఐటిఐలో ఉచిత శిక్షణకు ఆహ్వానం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ ఉపాధి కల్పన, శిక్షణ శాఖ వారి పారిశ్రామిక శిక్షణా కేంద్రాలలో (ఐ.టి.ఐ) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏ.టి.సి)లలో ఉచితంగ అడ్మిషన్ పొంది వివిధ పారిశ్రామిక కోర్సులలో శిక్షణ పొందడానికి 2025 సంవత్సరానికి అడ్మిషన్లు తేదీ 22.07.2025 నుండి 31.07.2025 వరకు జరుగుతాయని జిల్లా కన్వీనర్ మరియు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ) (బాలుర), నిజామాబాద్ ప్రిన్సిపాల్ జి.యాదగిరి జిల్లా ఉప కార్మిక అధికారి, ఎం-యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఐదు (5) ప్రభుత్వ ఐ.టి.ఐలలో, (03) మూడు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్(ఏ.టి.సి) మరియు మూడు (3) ప్రైవేటు ఐ.టి.ఐలలో అడ్మిషన్లకు 14 సం.. పైబడిన అభ్యర్థులు అర్హులని, అడ్మిషన్లకు వయస్సు పరిమితులు లేవని,నోటిఫికేషన్, 22 2 website: https://iti.telangana.gov.in చూడాలని సూచించారు. అభ్యర్థులు పైన తెలిపిన వెబ్ సైట్లో తేదీ: 22.07.2025 నుండి 31.07.2025 వరకు రిజిస్టర్ చేసుకుని అన్నీ ఒరిజినల్ సర్టిఫికేట్లు స్కాన్ చేసి అప్లోడ్ చేయాలన తెలిపారు. మొదటి దశలో అప్లై చేసి సీటు పొంది వారు కేవలం ఆప్షన్స్ పెడితే చాలని తెలిపారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ మేమో ప్రకారం పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ ఆధార్ కార్డులో ఉండేలా చూసుకుని ధరఖాస్తును సమర్పించాలి. ధరఖాస్తు చేసే సమయంలో ఉపయోగించిన మొబైల్ (సెల్) నెం. ఇ-మెయిలలను ఐ.టి.ఐ కోర్సు పూర్తి అయ్యేవరకు మార్చరాదు.

మరిన్ని వివరాలకు సెల్: 9948195654, 9490057403 సంప్రదించాలని తెలిపారు.

# కేటిఆర్ జన్మదినం సందర్భముగా మాజీ ఎంపిపి ఆర్థిక సహాయం

**రుద్రంగి జూలై 24 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన లింగంపెల్లి నారాయణ అనే వ్యక్తికి చెందిన లాండ్రి షాప్ గత వారం రోజుల క్రితం షాట్ షర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగి ఆస్థి నష్టం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రుద్రంగి మండల మాజీ ఎంపిపి గంగం స్వరూప మహేష్,కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా నారాయణకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.నిరుపేద కుటుంబానికి చెందిన నారయణకు జీవనోపాధి అయిన లాండ్రి షాపు కాలిపోవడం దురదృష్టకరమని అన్నరు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్,నాయకులు మంచే రాజేశం, చెప్పాలా గణేష్, సుందర్, దుబ్బ రవి, కాదాసు లక్ష్మణ్, ఉప్పులూటి గణేష్, ఆకుల గంగాధర్, కర్ణ



వత్తుల దేవేందర్, లావుడియా మోహన్, గంట ప్రశాంత్,కోడ గంటి శ్యామ్, పెద్దలు, గజల్ లాల్, గంగారెడ్డి పాల్గొన్నారు.


## పెగడాపల్లిలో కురుమ సంఘం సభ్యత్వ నమోదు



**బోధన్, జూలై 24 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో గురువారం కురుమ సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న కురుమ సంఘం మరియు సహకార సంఘంలో ఎన్నికల్లో ఈ సభ్యత్వం ఉపయోగపడుతుందని దీనికి గాని ఒక్కొక్కరు 100 రూపాయలు చెల్లించాలని బోధన్ మండల కురుమ సంఘం అధ్యక్షులు మేడి రవి తెలిపారు. బోధన్ మండలంలో అన్ని గ్రామాల్లో ఈ సభ్యత్వం తొందరగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కురుమ సంఘం ప్రతినిధులు టేకుల పోచగొండ, బీరయ్య, మేడి రమేష్, డి గంగాధర్, టేకుల రవి, మేడి సాయిలు, మేడి గంగాధర్, మేడి పోతుగొండ పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 24 (జనంసాక్షి) :** కామారెడ్డి లో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసం వద్ద గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్ సమక్షంలో నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవి యాదవ్, కృష్ణాజి రావు, కాసర్ల రవి, పార్టీ అధికార ప్రతినిధులు బల్వంత్ రావు, గైని శ్రీనివాస్ గౌడ్, అర్కల ప్రభాకర్ యాదవ్, జూకంటి మోహన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైదాపూర్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**సైదాపూర్ జులై 24 (జనంసాక్షి):** మండలంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో బారాస మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో మొక్కలను నాటారు అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు అనంతరం బారాస నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి వెంకేపల్లి సహకార సంఘం అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి వెన్నంపల్లి సహకార సంఘం అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి బారాస మండల ప్రధాన కార్యదర్శి చల్మల రాజేశ్వర్ రెడ్డి వెన్నంపల్లి సహకార సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సంఘాల తిరుపతి పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో యరియూ కొరత చిగురు వెంకన్న



**ముస్తాబాద్ జులై 24( జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామ నివాసులు ఒక సామాన్య రైతు చిగురు వెంకన్న మాట్లాడుతూ మండలానికి 10 కిలోమీటర్ల దూరం ఉన్నటువంటి కొండాపూర్‌లో యురియూ , దుక్కి మందు కొడతా ఏర్పడ్డది రైతులు పొరుగు మండలం ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ సిరిసిల్ల ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది, వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే కొండాపూర్‌లో గోదాము లేక నిల్వ చేయలేకపోతున్నామని వ్యవసాయ అధికారులు సమాధానం చెబుతున్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొండాపూర్ గ్రామంలో గోదాం ఏర్పాటు చేసి వ్యవసాయ రైతులకు సంబంధించినటువంటి మందులు గాని, పనిముట్లు గాని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

## 30వ సారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు



సదాశివనగర్ జూలై 24 (జనంసాక్షి) : కామారెడ్డిలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో లింగంపేట్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సతీష్ అనే యువకునికి డెంగ్యూ వలన ఓ పాజిటివ్ రక్తపలకలు అత్యవసరంగా అవసరం ఉండడంతో కుటుంబ సభ్యులు ధర్మారావుపేట్ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కృష్ణకర్ రావును సంప్రదించగా వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో 30 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చాలా సమయాల్లో ఆపత్కాలంలో ఆదుకుంటున్న ఉపాధ్యాయుడు కృష్ణకర్‌రావును పేషెంట్ బంధువులు జిల్లా రక్తదాతల సేవాసమితి ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణకర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆపత్కాలంలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా ఉండాలని తెలిపారు. ప్లేట్లెట్స్‌ను ప్రతి 15 రోజులకు ఒకసారి ఇవ్వవచ్చని, మొత్తం రక్తం అయితే ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇవ్వవచ్చు అని తెలిపారు. ప్రతి వ్యక్తి రక్తదానం చేయడంతో పాటు క్వాలిటీ ప్రొడక్ట్స్ వాడాలని ఈ క్వాలిటీ ప్రొడక్ట్స్ యొక్క స్టాండర్డ్స్‌ను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ నిర్ణయిస్తుందని ప్రతి ఒక్కరూ బి.ఐ.ఎస్ స్టాండర్డ్స్ పాటించే ఐఎస్ఐ మార్క్ కలిగిన వస్తువులనే వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రక్తదాతల సేవాసమితి ప్రతినిధులు శివకుమార్ శ్రీధర్ శ్యామ్ రావు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

- **బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ**



**ఆర్మూర్ జూలై 24( జనంసాక్షి):** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ నష్టాల్లో కూరుకుపోయి నడపలేని స్థితిలో ఉన్న ఆర్టీసీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం ద్వారా 6700 కోట్లు ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా మహిళలందరికీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ శుభాకాంక్షలు తెలిపారు.ఆడబిడ్డ అడుగుకు అర్థం చెప్పిన పాలనకు ఇది గొప్ప నిదర్శనం 18 నెలల్లోనే 200 కోట్ల ఉచిత ప్రయాణాలు ఇది అభివృద్ధికి కాదు, ఆత్మ విశ్వాసానికి బస్సు టికెట్టు,ఈ పథకంతో ప్రతి మహిళ భయంతో కాకుండా ధైర్యంతో గమ్యానికి చేరుకుంటుంది. ఈ ప్రభుత్వం అందించిన ఓ భరోసా ఇది మార్పు మొదలైన దశ ఈ అవకాశాన్ని వినియోగించుకున్న లక్షలాది మహిళలకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ పథకాన్ని ప్రతి రోజు విజయవంతంగా నడిపిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు సిబ్బందికి శ్రమకు వందనమన్నారు.

# మోటార్ వెహికల్ చట్టం పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

- **అడ్వకేట్ ఎర్ర రమేష్**



**మల్లాపూర్ జూలై 24(జనంసాక్షి ) :** మనదేశంలో ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో 26,700 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోయారు మరియు గత సంవత్సరం 52,609 మంది జాతీయ రహదారులపై ప్రాణాంతక ప్రమాదాలకు గురయ్యారు అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు. అంటే సమాజంలో వాహన ప్రమాద నియంత్రణ చట్టంపై ప్రజల్లో సరైన అవగాహన లేదనేది మనకు ఇక్కడ అర్థమవుతుంది. వాహన ప్రమాద నియంత్రణ చట్టం పై భారత రాజ్యాంగంలో వాహనాల నియంత్రణ కోసం ప్రత్యేకంగా ఆర్టికల్ అనేది లేదు కానీ రాజ్యాంగాన్ని లోతుగా అధ్యయనం చేస్తే ముఖ్యంగా ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికి జీవించే హక్కు ఉంది. కాబట్టి ఎవరికీ ఎలాంటి హాని కలుగకుండా అందరూ జీవించేలా, రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా చూసుకోవడం మరియు ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రభుత్వ బాధ్యత. అందుకోసం మోటర్ వాహనాల చట్టం 1988లో ఒక చట్టం తీసుకురావడం జరిగింది. మోటారు వాహనాల చట్టం 1988 అనేది రిజిస్ట్రేషన్, లైసెన్సింగ్, ట్రాఫిక్ నియమాలు జరిమానాలతో సహా రోడ్డు రవాణా యొక్క అన్ని అంశాలను నియంత్రించే సమగ్ర భారతీయ చట్టం. ఈ చట్టం ప్రకారం రహదారి భద్రతకు సంబంధించి అనేక నిబంధనలు మరియు వాహనాల రిజిస్ట్రేషన్ ట్రాఫిక్ నియమాలు రోడ్డు భద్రతని మెరుగుపరచడానికి ప్రమాదాలను తగ్గించడానికి ఈ చట్టం రూపొందించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించినందుకు శిక్షలు కూడా అమలు చేయబడుతుంది. ఈ చట్టంలో ముఖ్యంగా 1. రోడ్డుపై వాహనం నడిపే ప్రతి డ్రైవర్‌కు సరైన లైసెన్స్ కలిగి ఉండాలి. 2. ప్రతి వాహనం తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. 3. ప్రతి వాహనానికి బీమా కలిగి ఉండాలి. 4. ట్రాఫిక్ నిబంధన లపై అవగాహన ఉండాలి, వాహనాల వేగ నియంత్రణ, సురక్షితమైన డ్రైవింగ్ నియమాల ను తెలుసుకొని ఉండాలి.మోటార్ వెహికల్ చట్టం 1988 లోని సెక్షన్ 3 ప్రకారం రోడ్డుపై వాహనాలు నడపడానికి ప్రభుత్వం జారీ చేసే లైసెన్స్ తప్పనిసరి ఉండాలి, అలాగే సెక్షన్ 39 ప్రకారం మీరు ఒక వాహ నాన్ని కలిగి ఉంటే దానిని చట్టబద్ధంగా నడపడానికి దానిని రిజిస్ట్రేష న్ చేయించుకోవాలి. మోటార్ వెహికల్ యాక్ట్ 1988 ను 2019లో భారత పార్లమెంట్‌లో చట్టసవరణ బిల్లును ప్రవేశపెట్టి మార్పులు చేశారు. అందు లో భాగంగా మైనర్ వాహనం నడుపుతున్నట్లు తెలిస్తే చట్ట పరంగా సంరక్షకులే బాధ్యత వహించాలి. ముఖ్యంగా వారి తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. అదేవిధంగా పౌరులు ముఖ్యంగా పాటించవ లసినవి. 1.మద్యం సేవించి, మాదకద్రవ్యాలు మత్తు పానీయాలు తీసుకుని వాహనం నడపరాదు 2. సీటు బెల్టు మరియు హెల్మెట్ కావలసిన సేఫ్టీని తప్పనిసరిగా ధరించాలి. 3. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపకూడదు. మోటార్ వెహికల్ చట్టం పై ప్రజలు సరైన అవగాహనను కలిగి ఉన్నట్లయితే ప్రమాదాలను నివారించవచ్చునని మెట్‌పల్లి బార్ అసోసియేషన్ మెంబర్ అడ్వకేట్ ఎర్ర రమేష్ తెలిపారు.

# మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను అకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

- **సిబ్బంది విధులలో క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సూచన**






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24 (జనంసాక్షి) :** మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీసులకు సూచనలు చేశారు. రోల్ కాల్ ను పరిశీలించారు.రాత్రి సమయాలలో బీట్ పద్ధతిని సక్రమంగా నిర్వర్తిస్తూ నేరాలను అరికట్టాలని,పోలీస్ స్టేషన్లో ఎలాంటి పెండెన్సీ లేకుండా ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని,విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతపై స్పష్టమైన దృష్టి పెట్టాలని,జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు,సిబ్బంది యొక్క బ్యారక్ పరిశీలించి శుభ్రత పాటించాలని సూచించారు.తనిఖీ సందర్భంగా మొదట రోల్ కాల్‌ను పరిశీలించి, హాజరైన మరియు గైర్హాజరైన సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. మానవ వనరుల పూర్తిస్థాయిలో వినియోగం రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇది సిబ్బందిలో నిబద్ధతను, క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసుకు క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసుకు శుభ్రమైన యూనిఫామ్, నీట్ సేవింగ్ అందాన్ని తీసుకొస్తాయని వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు. దర్యాప్తు ప్రక్రియలో కానిస్టేబుళ్ల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి కేసును నిజాయితీతో, నైపుణ్యంతో, సమగ్రంగా విచారించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారిపై ఉందన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులపై వేగంగా స్పందించి తక్షణమే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద చర్యలపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విపిఒలు తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ, సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల రక్షణనే ధ్యేయంగా భావిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని అన్నారు. డయల్ 100 ద్వారా అందే ఫిర్యాదులపై వేగంగా, సమర్థవంతంగా స్పందిస్తూ, ప్రజలకు విశ్వాసం కలిగించేలా వ్యవహరించాలని అధికారులకు మరియు సిబ్బందికి ఎస్పీ తెలిపినారు.ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, రూరల్ సీఐ రామన్, యస్ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన భూమిలో పంట తొలగింపు



**పెద్ద కొడప్గల్ జులై 24 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి, సోంపేట అటవీ ప్రాంతానికి గురువారం ఉదయం పోలీసు శాఖ, అటవీశాఖ సిబ్బంది చేరుకున్నారు. ఆక్రమణకు గురైన భూమిలో కబ్జాదారులు వేసుకున్న పంటలను జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో తొలగించారు. అటవీ శాఖ భూమి హద్దుల వద్ద బౌండరీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు ఎఫ్డిఓ సునీత, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికుమార్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆక్రమణకు గురైన భూమిలో పది ఎక్టార్‌లలో మొక్కలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. అటవీ శాఖ భూమిలో చెట్లను నరికివేసి పంట సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అధికారులు పంటను తొలగిస్తున్న సమయంలో కొందరు రైతులు (అటవీ శాఖ భూమిని ఆక్రమించుకున్న వారు) అక్కడకు చేరుకుని సుమారు లక్షల రూపాయలు ఖర్చు చేసి పంటను వేసుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంటలను తొలగించిన మాదిరిగానే మిగతా కబ్జాదారుల పంటలను కూడా పూర్తిగా తొలగించాలని, లేనియెడల పురుగు మందులు సేవించి ఆత్మహత్య చేసుకుంటామని అన్నారు. అధికారులు కలుగజేసుకుని సంఘటన స్థలం నుంచి తండావాసులను వెళ్లగొట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సీఐ రవికుమార్, పెద్ద కొడప్గల్ ఎస్సై అరుణ్ కుమార్, బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి, మద్నూర్ ఎస్సై విజయ్ కొండ, పిట్లం ఎస్సై రాజు, ఫారెస్ట్ ఎఫ్డిఓ సునీత, ఎఫ్ఆర్ఓ రవికుమార్, ఉన్నారు.



# పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గొడుగులు అందించారు

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం





**వీణవంక జూలై 24 (జనంసాక్షి) :** వీణవంక కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం వీణవంక పోలీస్ స్టేషన్‌ను గురువారం రోజున తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ సీఐ కె.లక్ష్మీ నారాయణ,వీణవంక పోలీస్ స్టేషన్ స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి కమీషనర్‌కు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అంతేకాకుండా వీణవంక మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల లోని 6 తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సుమారు 40 మంది విద్యార్థులకు పోలీసులా ఆధ్వర్యంలో గొడుగులను అందజేశారు.కరీంనగర్ కమీషనర్ గౌస్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను,పరిసరాలను పరిశీలించారు.సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి,వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న సిబ్బందితో మాటాడి,వారికి కేటాయించిన విధులు,రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్‌లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని స్థానిక ఎస్ఐ కు సూచించారు.కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మండల బస్టాండ్ పరిధిలోని రద్దీ ప్రాంతాలలో ముఖ్యమైన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను పోలీసుస్టేషన్‌లో పోలీసు కమీషనర్ ప్రారంభించారు.వాటి ఏర్పాటుకు కృషి చేసినందుకు ఎస్ఐ ఆవుల తిరుపతిని అభినందించారు.తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్,ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్,హెచ్ఆర్ఎంఎస్,ఈ-సాక్ష్య,టెక్ డాటం,ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్,సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు,సీడీఆర్,పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్,బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి,వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు.ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి,పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి,వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా,సబ్-సెక్టార్లుగా విభజించి,వాటికి గ్రామాల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ సీసీటీఎన్ఎస్, రిసెప్షన్,కోర్టు డ్యూటీ,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,బీట్,పెట్రోలింగ్,సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని పలు సూచనలు సూచించారు.పోలీసులు నిజాయితీ,క్రమశిక్షణ,సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని,ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఎస్ఐ ఆవుల తిరుపతి కు కిందిస్థాయి సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ కె.లక్ష్మి నారాయణ,ఎస్ఐ ఆవుల తిరుపతి తోపాటు ఇతర కిందిస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**హుజురాబాద్, జూలై 24 ( జనంసాక్షి) :** కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలను పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారంఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలుజరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.అన్ని వర్గాల అభ్యున్నతికి కేటీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య, మాజీ కౌన్సిలర్లు అపరాజ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, కల్లెపల్లి రమాదేవి రోశెందర్, గని శెట్టి ఉమామహేశ్వర్, కొంద్ర నరేష్, మక్క పల్లి కుమార్, ప్రతాప కృష్ణ, ఇమ్రాన్, కొయ్యడ శ్రీదేవి, కమలాకర్ , చంద గాంధీ ,కేసరి మధుకర్ రావు, బత్తుల సమ్మయ్య, మోరె మధు, దిల్ శ్రీనివాస్, కత్తెరసాల సదానందం, ముశం అశోక్, లింగ మూర్తి, మక్కపల్లి రమేష్ ,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## పెగడాపల్లిలో దామర చెరువు కట్టను పరిశీలించిన బోధన్ మండల అధికారులు



**బోధన్, జూలై 24 ( జనంసాక్షి ) :** గత రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని లోతట్టు ప్రాంతాలను మండల అధికారులు అప్రమత్తం చేశారు. అందులో భాగంగా గురువారం బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో దామర చెరువు కట్టను, తూములను పరిశీలించి కాలువల ద్వారా నీటిని పంట పొలాలకు ఉపయోగించాలని సూచించారు. ఒక తూము రిపేరు ఉండడం వల్ల వర్షాకాలం తదనంతరం మరమ్మత్తులు చేయిస్తానని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహశీల్దార్ విఠల్, ఎంపీడీవో బాలగంగాధర్, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్, ఆర్ఐ గంగాధర్, గ్రామస్తులు మేడి రవి, మాజీ విడిసి చైర్మన్, రైతులు లక్ష్మణ్, సాయిబాబా, సాయిలు, భూమన్న, గంగాధర్ పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డు పంపిణీ

**సదాశివ నగర్ జూలై 24( జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి సునంద రేషన్ డీలర్ వనజ నీరజ్ పంపిణీ చేశారు .ఈ సందర్భంగా లబ్ధిదారులు గైని శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకానికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం సంక్షోమాలు ఎన్నో అమలు చేస్తుందని రాష్ట్రంలో 500 కే సిలిండర్ ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు మహాలక్ష్మి ఉచిత ఆర్టీసీ బస్సు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని లబ్ధిదారుడు గైని శ్రీకాంత్ అన్నారు. అంతేకాకుండా బిసి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కొందరు నాయకులు బిసి రిజర్వేషన్ నచ్చడం లేదని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం లేదు అన్నాడు. అంతేకాకుండా నూతన రేషన్ కార్డులు పంపిణీ ద్వారా ప్రజలు సన్న బియ్యం పంపిణీ ఇలా అనేక పథకాలు అమలు చేసిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు .అంతేకాకుండా రేషన్ కార్డు పంపిణీ చేయాలని పదేళ్ల నుండి రేషన్ కార్డు లేని వారికి కూడా రేషన్ కార్డు వచ్చాయని అంతేకాకుండా ఈ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మరియు వివిధ శాఖ మంత్రులకు మరియు సదాశివ నగర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు మరియు సదాశివ నగర్ ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుడు గైని శ్రీకాంత్. గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి గ్రామంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ జులై 24 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకుల మాజీ సర్పంచ్ కాశోల్ల పద్మ దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కెసిఆర్ కిట్టు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుడు జవ్వాజి బాలకృష్ణ గౌడ్, మాట్లాడుతూ మండలంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు, ప్రభుత్వ హాస్పిటల్లో పండ్ల పంపిణీ, నిరుపేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, కాశోల్లా దుర్గాప్రసాద్,నగునూరి చందు, నగునూరి దుర్గ ప్రసాద్,రొడ్డ దేవదాస్, కర్రోళ్ల బాలయ్య, జెల్ల భూమయ్య, జోగెల్లి రాజనర్సు,మల్లేష్, ప్రవీణ్, రాజయ్య సభ్యులు నగునూరి చరణ్, ఎరుపుల సాయి తేజ, శివాని వివేక్ మరియు టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా జిల్లా విద్యాధికారిని

## కలిసిన టీఎన్జీవోల సంఘం నాయకులు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 24 (జనంసాక్షి) :**జిల్లా విద్యాధికారి చైతన్య జైనీని కరీంనగర్ టీఎన్జీవోల సంఘం నాయకులు శాలువ, పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా రంగంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. ఉద్యోగుల సమస్యలు, అభ్యున్నతి అవకాశాలపై చర్చించడమేగాక, సంబంధిత విషయాలపై అధికారులతో సహకారంతో ముందడుగు వేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, కేంద్ర సంఘ నాయకులు నాగుల నరసింహ స్వామి, గూడ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళ చైర్మన్ ఇరుమల్ల శారద, అర్సవెల్లి రాజేశ్వర్ రావు, నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

## బొల్లారంలో ప్రత్యేక వైద్య శిబిరం



**వేములవాడ గ్రామీణం, జూలై 24 (జనంసాక్షి) :** వేముల వాడ గ్రామీణ మండలం బొల్లారం గ్రామంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ ఆదేశాలతో గ్రామస్తులకు వైద్య పరీక్షలు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను అందజేసినట్లు ఆరోగ్య పర్యవేక్షకులు గంగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సుజాత, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, సరస్వతి, ఆశా కార్యకర్త మాధురి పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో బోనాల సందడి



**వేములవాడ, జూలై 24 (జనంసాక్షి):** వేములవాడ పట్టణం సాయినగర్ లోని కృష్ణవేణి ఈ టెక్నో పాఠశాలలో గురువారం ఆషాడ మాస బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతరాజు వేషధారణతో ఊరేగింపుగా అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అసరి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ అసరి సంధ్యారాణి, పిఈటి గౌరీ శంకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్చక సంఘం నూతన కమిటి ఎన్నిక ఏకగ్రీవం



**పిట్లం,జూలై24,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో గల రామాలయంలో గురు వారం ధూప దీప నైవేద్య అర్చక సంఘం సమావేశం నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడుగా కర్ణం రఘునాథ్ రావు, ఉపా ధ్యక్షుడుగా జోషి శ్యాం పంతులు,కోశాధికారిగా జోషి గంగాధర్ పంతులు ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లా డుతూ అర్చక సంఘం అభివృద్ధికి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపా రు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల అర్చకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**నాగిరెడ్డిపేట్ జూలై 24 (జనంసాక్షి):** మండలంలోని గోలిలింగాల గ్రామంలో లబ్ధిదారుడైన బుర్రకాయల ప్రవీణ్కు తెలం గాణ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సీఎం ఆర్ఎఫ్ చెక్కు మంజూరు కావడంతో ఆట్టి చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాబు,ఎల్లారెడ్డి నియోజకవర్గ యువ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్లు పంపిణీ చేశారు.లబ్ధిదారునికి 11, 000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశానుసారం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.దానితో లబ్ధిదారుడు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావుకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యే క ధన్యవాదాలు తెలియజేశారు.

## కేటీఆర్ సభను విజయవంతం చేయాలి



**సదాశివనగర్ జూలై 24 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బారాస నాయకులు విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కొత్తగా ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ దేశాలను ఒప్పించి ఎన్నో కంపెనీలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ రాకకు అందరు స్వాగతించాలన్నారు. సదాశివన గర్ గాంధారి రామారెడ్డి మండలాల నుంచి సకాలంలో కామారెడ్డి చేరుకొని ర్యాలీ గా లింగంపేట్కు ర్యాలీలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనా లని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రములో సదాశివ నగర్ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, గాంధారి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు, రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, జిల్లా బీసీ నాయ కుడు కళాలి సాయ గౌడ్లు విజ్ఞప్తి చేశారు.

### కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన నాయకులు



**ఎడపల్లి, జూలై 24 (జనంసాక్షి) :** మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎడపల్లి మండ లం మంగళ్ పాడ్ గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు దారి పొడ వున మొక్కలు నాటి పర్యావర ణానికి ప్రతీకగా నిలిచారు. తమ అభిమాన నాయకుడి జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి కేటీఆర్ ఆయు రారోగ్యాలతో ఉండడంతో పాటు భవిష్యత్తులో తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని వారు ఆకాంక్షించారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటుతున్నప్పుడు జనంసాక్షి క్లిక్ మనిపించింది.

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు





**చొప్పదండి, జులై 24 (జనంసాక్షి):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెల్మశ్రీనివాస్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లాగ్రంథా లయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి, ప్రపంచంలోని దేశాల సరసన తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపేందుకు కేటీఆర్ ఎంతో కృషిచేశాడని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కేటీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. పట్టణాలకు మాత్రమే పరిమి తమై ఉన్న ఐటీ రంగాన్ని కరీంనగర్కు తీసుకువచ్చిన ఘనత కేటీఆర్కే దక్కుతుందని కొనియాడారు. పాల్గొన్నారు.

**ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ముత్తారం మండల కేంద్రంలోని కాసార్ల గడ్డ వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయ కులు మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య,అత్తే చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు,పిఏసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పం చుల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్ తో కలసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రిగా ఉండి ప్రపంచ దేశాల సరసన తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని కొనియాడారు. ప్రభుత్వ పాలనతో పాటు పార్టీ బాధ్యత చేపట్టి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కేటీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. పట్టణాలకు మాత్రమే పరిమితమైన ఐటీ రంగాన్ని గ్రామీణ ప్రాంతానికి చేరువగా తీసుకొచ్చిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందని కొనియాడారు. పాల్గొన్నారు.

**నాగిరెడ్డిపేట :** మండల కేంద్రంలో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురు వారం మండల మాజీ జడ్పీటీసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు.స్థానిక రాంప్రతాప్ థియేటర్లో కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ రాష్ట్రం ఐటి రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు.అలాగే అభివృద్ధిలో కుంటుపడ్డ ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు.పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్



**జమ్మికుంట, జూలై 24 (జనంసాక్షి) :** ఇల్లందకుంట మండల పరిధిలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తు న్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైతే తప్ప బయటకు రావద్దని ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ తెలి పారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అకాల వర్షాలతో పిడుగులు పడే అవకాశం ఉంటుందని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. వర్షం కారణంగా పాతబడిన గోడలు ఉన్న ఇంటి వద్ద ఉండకుండా వీలైనంతవరకు దూరంగా ఉండాలని లేక పునరావాస కేంద్రాల్లో ఉండాలని సూచించారు. ఇంటి సమీపంలో ఎలాంటి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉండడం వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలను బయటకు రాకుండా చూసుకోవాలని తల్లిదండ్రులు ఈ విషయంలో జాగ్రత్తలు పాటిం చాలని వర్షం పడుతున్నప్పుడు చెట్ల కింద ఉండకుండా చూసుకోవాలని ముఖ్యంగా రైతులు వర్షం పడుతున్నప్పుడు బావుల దగ్గర కరెంటు పనులు చేయకూడదని కరెంటు సంబంధించిన వస్తువులతో పాటు ఇనుప వస్తు వులను ముట్టుకోవద్దని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని వాగులు కుంటలలో అవగాహన లేని వ్యక్తులు చేపలు పట్టడానికి వెళ్లకూడదని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంక్షేమమే మాకు ముఖ్యం

- ఎమ్మెల్సీ, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్



**జమ్మికుంట, జూలై 24 (జనంసాక్షి):** ఎమ్మెల్సీ, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలోని కమలాపూర్, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల కాలం లో శుభకార్యాలకు హాజరుకాని కుటుంబ సభ్యులను కలిసి వారికి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇటీవల కాలంలో అనారోగ్య కారణా లతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారికి సానుభూతిని తెలిపారు. ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం బండి మల్లేష్ గ్రామంలోని సమస్యలను వెంకట్ దృష్టికి తీసుకెళ్లగా జిల్లా మంత్రు ల, జిల్లా అధికారులతో మాట్లాడి గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గని శ్రీనివాస్, రామకృష్ణ, కృష్ణమోహన్, శ్యామ్ సుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగాం గ్రామంలో రేషన్ కార్డు పంపిణీ

**సాహసనగర్ జూలై 24 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని జనగాం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సంధ్యతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధి దారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంకిటి జనార్దన్ రెడ్డి,దర్వాయి శ్రీకాంత్. డీలర్ రంజిత్ పాల్గొన్నారు.



# ఎరువుల కొరత.. సృష్టిస్తే కఠిన చర్యలు

**ఫెర్టిలైజర్ దుకాణాల్లో నిబంధనలు పాటించాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 24 (జనంసాక్షి)**

ఎరువుల దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో గల సీఎస్సి వివిఎల్ ఈ, శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాలలో కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఉన్నారు.



## 26న కామారెడ్డిలో మెగా జాబ్ మేళా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24 (జనం సాక్షి)**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటన తెలిపారు.హెచ్ సి ఎల్ టెక్ బి వారు కామారెడ్డి జిల్లాలో ఈనెల 26 శనివారం సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగ మేళాబీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్ బి ప్రోగ్రాం కొరకు 2024 మరియు 2025 సంవత్సరం లో ఇంటర్ పూర్తి చేసుకున్న వారు ఎంపీసీ, ఎం ఇ సి, సిఇసి, బైపిసి,వొకేషనల్ కంప్యూటర్స్ విద్యార్థులకు,జులై 26న ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల కామర్స్ ల్యాబ్, కామారెడ్డి లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గతంలో 60 కి పైగా విద్యార్థులు హెచ్ సి ఎల్ టెక్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. దీనిలో భాగంగా జూలై 26న జిల్లా లోని అర్హతగల ప్రతి ఒక్క విద్యార్థి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి. షేక్ సలాం మరియు హెచ్ సి ఎల్ ప్రతినిధి రాజేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, రంగ మరియు ప్రవేట్ కళాశాలలో ఎంపీసీ, ఎం ఇ సి, సిఇసి , బైపిసి ఒకేషనల్ కంప్యూటర్స్ లో 75% ఓవరాల్ గాను, 60% మ్యాతమాటిక్స్ లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు తమ పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంటర్మీడియట్ 2025 సర్టిఫికెట్ నకలు ఆధార్ కార్డు నకలు,ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు. మరియు పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి. ఎల్. ప్రతినిధి సెల్ఫోన్ నెంబర్ ను 8074065803 7981834205 సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఘనంగా కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూలై 24 (జనం సాక్షి):**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 49వ జన్మదిన వేడుకలను హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్రావు, పిఏసిఎస్ ప్రెసిడెంట్ పొనగంటి సంపత్ గారల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం రోజున పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి కేటీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కే డి సి సి వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ల తో పాటు మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాంప్రూవ్ మహారాజ్ తండాను సందర్శించిన ఎంపీడీవో

**పెద్ద కొడప్గల్ జులై 24 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండలం పోచారం గ్రామపంచాయతీ పరిధిలోని రాంప్రూవ్ మహారాజ్ తండాను గురువారం ఇన్ఛార్జ్ ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు తండాను సందర్శించినట్లు చెప్పారు. మౌలిక సదుపాయాల విషయమై గ్రామస్థులతో మాట్లాడినట్లు, వారి సమస్యల పరిష్కారానికి నివేదికను కలెక్టర్కు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ ప్రజలు ఉన్నారు.




## దళిత మహిళను.. నమ్మించి మోసగించి



✧ మైనర్ బాలిక ఉన్నప్పుడు ఒకమాట

✧ కోరిక తీరిన తరువాత ఇప్పుడు మరోమాట

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనం సాక్షి) :**

సమాజంలో దళిత మహిళకు మాయ మాటలు చెప్పి,మోసం చేయడం కొనసాగుతూనే ఉంది. ఇలాంటి ఘటనే కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో చోటు చేసుకొంది. వివరాలలోకి వెళితే... బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన నల్లజేరు జ్యోతి అనే మహిళను 16 ఏండ్ల వయస్సు ఉన్నప్పుడు తెలిసి తెలియని సమయంలో బీర్కూర్ మండల కేంద్రానికే చెందిన నర్రా సాయిలు అనే నాయకుడు మాయ మాటలు చెప్పి ప్రేమిస్తున్నానని నమ్మబలికాడు. తనను పెళ్లి చేసుకుంటే నీకు రెండు ఎకరాల పొలం ఇస్తానని, అదేవిధంగా ఒక ఇల్లు కూడా కట్టిస్తానని, అంతేకాకుండా 5తులాల బంగారం కూడా నీపై పెడతానని చెప్పి వేములవాడ దేవాలయంలో పెళ్లి చేసుకున్నాడని బాధితురాలు జ్యోతి పేర్కొన్నారు. తీరా ఇప్పుడు తన వయస్సు 32 సంవత్సరాలకు రాగానే తనపై కోరిక తీరిన తరువాత ఎనిమిది ఏండ్ల బాబు ఉండగా మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని తనకు తీరని అన్యాయం చేస్తున్నాడని పేర్కొంది. తనని ప్రతి నిత్యం వేదిస్తూ, మానసికంగా హింసిస్తున్నాడని ఆరోపణలు చేశారు. ఈ విషయంపై బీర్కూర్ పోలీసులకు గత మూడు నెలల క్రితం పిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు న్యాయం జరగలేదని పేర్కొన్నారు. తనకు ఇస్తానన్న పొలం, కట్టిస్తానన్న ఇల్లు, పెడతానన్న బంగారం ఏమయ్యాయని అడగగా మొన్నటి వరకు సతాయించి, నిన్న ఇరు కుల సంఘాల సాక్షిగా వెళ్ళిపోయాడని ఆమె అన్నారు. ఈ విషయంపై తాను తన తమ్ముడు పని నిమిత్తం బయలు దేరి వెళ్తుండగా బీర్కూర్ మండల కేంద్రంలోని కామప్ప చౌరస్తాలో అతడు కనిపించగా నన్ను వాడుకొని, మోసం చేశావ్, నా బతుకు, నా కుమారుని బతుకు ఎలా అని ప్రశ్నించగా నీకేం చెప్పేదే మాల ముండా అని దుర్భాషలాడుతూ తనపైకి కులం పేరుతో తిడుతూ పైకి పైకి రాగానే తన తమ్ముడు తోసేస్తే కింద పడ్డాడని ఆమె తెలిపారు. తనను చిన్న వయసులో ఉన్నప్పుడు మోసం చేసిన నర్రా సాయిలుపై ఫోక్సో చట్టం కింద, కులం పేరుతో దూషించినందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తనకు తన కుమారుడికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని అన్నారు. ఈ విషయంపై దళిత సంఘాలతో ఉద్యమం చేస్తానని, తనకు జరిగిన అన్యాయం సమాజంలో మరో మహిళకు జరగకూడదని పేర్కొన్నారు. తనకు న్యాయం జరిగే వరకూ న్యాయపోరాటం చేస్తానని జ్యోతి వెల్లడించారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 24 (జనంసాక్షి) :**

జిల్లాలోని అధికారులు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో కలెక్టర్ గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, భారీ వర్ష సూచనల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, టీబీ ముక్త్ భారత్ అభియాన్, డబుల్ బెడ్ రూం అంశాలపై మండల, నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో 51 లక్షల పైబడి మొక్కలు నాటాల్సి ఉన్నందున, లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల వారీగా రెండు రోజులలో నిర్దేశిత లక్ష్యాలకు మించి మొక్కలు నాటించాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో వన మహోత్సవం లక్ష్య సాధన జరగాలని అన్నారు. వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో ఆరు నెలల పాటు పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను నియంత్రించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విష జ్వరాలు వంటివి ప్రబలితే, పరిసర ప్రాంతాల వారికి కూడా రక్త పరీక్షలు నిర్వహించాలని, పారిశుధ్య పనులు, ఫాగింగ్ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. ఇదిలాఉండగా, అసంపూర్తిగా ఉన్న పాఠశాలల అదనపు తరగతి గదులు, అంగన్వాడీ భవనాలు, పీ. హెచ్.సీ, హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు వంటి వాటిని త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాల్టీ ఫారాలను తనిఖీ చేసిన వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు



బోధన్, జూలై 24 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు గురువారం సాలూరు మండల పరిధిలోని కోళ్ల దాన పరిశ్రమలను వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయానికి వాడాల్సిన యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రెవిన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులకు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ మేరకు నేడు సాలూరు మండల పరిధిలోని కోళ్ల దాన పరిశ్రమను సందర్శించడం జరిగింది ఈ సంఘటన లో ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని తనిఖీల్లో గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు వాడినట్లయితే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శశిభూషణ్, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్వేత, ఏఎస్ఐ నాగభూషణం పాల్గొన్నారు.

## బకాయిపడ్డ దుకాణాన్ని సీజ్ చేసిన మున్సిపల్ కమిషనర్



బోధన్, జూలై 24 (జనంసాక్షి) : బోయిన పట్టణంలోని వీక్లీ మార్కెట్ లో గల దుకాణ సముదాయంలో బకాయి పడ్డ ఏడవ నంబర్ దుకాణాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరిగింది. మున్సిపల్ పరిధిలో బకాయిలు కలిగిన వ్యాపార దుకాణాలను మున్సిపల్ అధికారులు ఇప్పటికే నోటీసులు అందించిన విషయం తెలిసిందే. అయితే సదరు యజమానులు ఇప్పటివరకు మున్సిపల్ కార్యాలయం బకాయి పడ్డ డబ్బులను చెల్లించకపోవడంతో ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు దుకాణాలను సీజ్ చేయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఆర్ఓ శంకర్ గౌడ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాతృశ్రీ పాఠశాలలో వన మహోత్సవం



బోధన్, జూలై 24 ( జనంసాక్షి ) : బోధన్ సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం పట్టణ శివారులోని మాతృశ్రీ పాఠశాల విద్యార్థులు పాఠశాల ఆవరణలో విరివిగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ హాజరై మాతృశ్రీ యాజమాన్య ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ మాట్లాడుతూ, మన మహోత్సవంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మెరుగైన వాతావరణ అందించే సౌకర్యం కలుగుతుందని అందువలన ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ పాఠశాల యాజమాన్య ప్రతినిధి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 14వ వర్ధంతి వేడుకలు

- తాత ఆశయాలను కొనసాగిస్తా
- ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తా
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



హుజురాబాద్, జూలై 24 ( జనంసాక్షి): స్నేహశీలి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 14 వర్ధంతిని హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్‌రోడ్‌లో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు,ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని,వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ.నరసింహారావుకు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేసి రాజకీయ చతురత ప్రదర్శించారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు.తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ విద్య,వైద్య విషయంలో ముందుండి పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు








కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 24 (జనంసాక్షి) : ప్రగతి ప్రధాత , ప్రజాభిమాన నేత, యూత్ ఐకాన్ నవ శకానికి నాంది పలికిన నాయకుడు మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్లహరిశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో భారీ కేక్ కట్ చేసిన అనంతరం పూలు, పండ్ల మొక్కలు, మిఠాయిలు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆయురారోగ్యాలతో జీవిస్తూ.. మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు తెలిపారు. పాల్గొన్నారు.

**ఎడపల్లి,** : మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మంగళ్‌పాడ్ క్రాసింగ్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దేరెడి శ్రీరామ్, మాజీ ఎంపీపీ కొండెం గల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ, ఐటీ రంగంలో ఎవలేని కంపెనీలు చేయడంతో పాటు సంస్కరణలు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో గుర్తించే విధంగా కేటీఆర్ పనిచేశారన్నారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇప్పటివరకు నెరవేర్చిన దాఖలాలు లేవని ఓట్ల పబ్బం కోసం గద్దెనెక్కి నేడు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై తెలంగాణ ప్రజలు అసహ్యించుకునే వరకు వెళ్లిందని రానున్న రోజుల్లో పార్టీ అభ్యర్థులను ఎన్నికలలో విజయం సాధించుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ మునుముందు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవడంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రజలు చూస్తారని వారు ఆశాభావం వ్యక్తం పాల్గొన్నారు.

**మేడిపల్లి,** : మేడిపల్లి మండలం కేంద్రం లో భిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట తారకరామారావు గారి జన్మదిన సందర్భంగా మేడిపల్లిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో జరిగిన కేటీఆర్ జన్మదిన వేడుకల్లో బంగారు దీపక్ మాట్లాడుతూ,తెలంగాణ రాజకీయాల్లో మాజీ మంత్రి కేటీఆర్ గారి ఓ ప్రత్యేక స్థానమని, మలిదశ ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిన అసలుసిసలు తెలంగాణ వాది ఐటీ పురపాలక మాజీ మంత్రి కేటీఆర్ అని బంగారు దీపక్ గారు అన్నారు .ఈ సందర్భంగా నాయకులు దీపక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేందుకు అమెరికాలో చేస్తున్న ఉద్యోగాన్ని సైతం వదిలి 2004 నుంచి పరోక్ష రాజకీయాల్లోకి వచ్చారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ సీఎం కేసీఆర్ అడుగు జాడల్లో నడుస్తూ మడమతిప్పని పోరాటం చేశారని తెలిపారు. 2018లో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి పార్టీని ప్రజలకు చేరువ చేయడంతోపాటు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొంటూ ముందుకుసాగుతున్నారనీ తెలిపారు ప్రతి ఏటా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతాయి నిరుపేదల అభ్యున్నతి కోసం వెచ్చించాలని కార్యకర్తలకు తరుచూ చెబుతూ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారని పేర్కొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలి



నిజాంసాగర్ జూలై 24 (జనంసాక్షి) : విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా విద్యాబోధన ఉండాలని మండల విద్యాశాఖ అధికారి వై తిరుపతిరెడ్డి అన్నారు గురు వారం నాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి సమావేశం నిర్వహించారు మండలంలోని వివిధ గ్రామాల పాఠశాల ఎస్ జిటి ఉపాధ్యాయులకు విద్యాబోధనలో పలు సూచనలు చేశారు మరికొందరికి రేపు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు పాఠశాలలో గ్రంథాలయాల నిర్వహణ, మరియు రీడింగ్ కార్నర్ గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై తిరుపతిరెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకటేశం, అచ్చంపేట కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్రాం రెడ్డి, రిసోర్స్ పర్సన్లు జి సురేందర్, ఏ అజయ్,. సీఆర్పీ నరసింహులు, వరలక్ష్మి, శ్రీధర్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నేటి యువతరానికి స్ఫూర్తి కేటీఆర్



పిట్లం,జూలై 24,(జనంసాక్షి): మండల కేంద్రంలోని భారసా కార్యాలయంలో భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో,బి ఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువతరానికి కేటీఆర్ స్ఫూర్తి నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వాసరి రమేష్,సీనియర్ నాయకుడు అన్నారం వెంకట్ రాంరెడ్డి,మాజీ ఎంపిపి విజయ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,నారాయణ రెడ్డి, నర్సాగౌడ్,శ్రీనివాస్ రెడ్డి,నవీన్,కరీం,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

- మహిళా సంఘాలు వ్యాపారంలోనూ రాణించాలి
- ఇందిరా మహిళ శక్తి కింద ఎరువుల విత్తనాల దుకాణాల ఏర్పాటు
- రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలో 23 ఎరువులు విత్తనాల దుకాణాల కేటాయింపు
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**బోయినపల్లి, జూలై 24 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో 2 ఎరువులు విత్తనాల దుకాణాలను ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. అనంతరం మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొం దిన మహిళలు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఇందిరా మహిళా కింద బోయినపల్లి మండలం కేంద్రంలో ధరిత్రి మహిళా సమాఖ్య అలాగే విలాసాగర్ గ్రామంలో విలాసాగర్ గ్రామైక్య సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన ఎరువుల విత్తనాల దుకాణాలను చొప్పదండి ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే 3 దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల బాధ్యులు ఐక్యంగా తమ దుకాణాలను సమర్థవంతంగా నిర్వహించి ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్లు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు పక్కదారి పట్టకుండా పర్యవేక్షించాలి

అన్ని రకాల ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాలలో విరివిరిగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం కోసం వండిన ఆహార పదార్థాలను పరిశీలించి, మెనూ ప్రకారం ఉన్నాయా అని తనిఖీ చేశారు. నీటి వసతి, టాయిలెట్స్, తరగతి గదులను పరిశీలించి, బడులలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను గమనించారు. ఇంకనూ ఏమైనా మౌలిక వసతులు అవసరం ఉన్నట్లయితే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని ఎంఈఓ రాములుకు, ప్రధానోపాధ్యాయులు సతీశ్, నరేష్ లకు సూచించారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ బడులలో మెరుగుపడిన సదుపాయాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి వివరిస్తూ, విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా జరిగేలా చొరవ చూపాలన్నారు. తరుచూ బడికి గైర్హాజర్ అయ్యే విద్యార్థులను గుర్తిస్తూ, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ, పాఠశాలల నిర్వహణ మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో కృషి చేయాలని హెచ్.ఎంలకు హితవు పలికారు. గ్రామాభివృద్ధి కమిటీ తోడ్పాటుతో విద్యార్థులకు ఐడీ కార్డులు, క్రీడా దుస్తులు సమకూర్చడం పట్ల కలెక్టర్ అభినందించారు. కాగా, పీఏసీఎస్ ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. వివిధ నిర్మాణ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ సందర్శించి, త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందిస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ సముదాయాన్ని సందర్శించి, అర్హులైన లబ్ధిదారులకు వాటిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ మనోహర్ రెడ్డికి సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ప్రతి విద్యార్థి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## గాంధారి మండలంలో సుడిగాలిలా పర్యటన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

- విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలన
- తిప్పారం వాగు బ్రిడ్జి అధికారులతో పరిశీలించారు
- ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం జరిగేలా చేయాలి
- వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు





**గాంధారి జులై 24 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గాంధారి మండలంలో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గారి తో పాటు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి పాల్గొన్నారు.
తిప్పారం వాగుపై గల లో లెవెల్ బ్రిడ్జిని అధికారులతో కలిసి పరిశీలించారు. గత సంవత్సరం అధిక వర్షాలు కురిసినప్పుడు లో లెవల్ బ్రిడ్జి పై నుండి వరద నీరు ప్రవహించి రాకపోకలకు ఇబ్బంది అయినా దృశ్య ఈసారి ముందు జాగ్రత్తగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలపై అధికారులకు ఆదేశించారు. వాగులో ఉన్న చెత్త చెదారం, బురదను తొలగించి వాగులో పైనుండి వచ్చే వర్షం నీరు కిందికి సాఫీగా వెళ్లేలా చూడాలని అన్నారు. అదేవిధంగా అధికంగా వర్షాలు కురిసినప్పుడు జిల్లాలో గుర్తించిన 38 ప్రాంతాలు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 12 ప్రాంతాలు ఉన్నాయని వాటితో పాటు బ్రిడ్జిలు, రోడ్లపై నుండి వరద నీరు ప్రవహించే ప్రాంతాలను గుర్తించి ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసి వాగులకు ఇరువైపులా బారికేడింగ్ చేయాలని అన్నారు. రెవెన్యూ పంచాయతీ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ పోలీస్ శాఖ వారు బృందం ఏర్పాటు చేసుకొని కోఆర్డినేషన్తో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలుతీసుకోవాలన్నారు. గాంధారి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఆకుల బాలయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని లబ్ధిదారుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఎక్కడ కూడా ఇసుక మరియు మొరం సమస్య లేదని ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్ధిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్పి మరీ రుణాలను అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి, ఏఈ హౌసింగ్ స్వర్ణలతను ఆదేశించారు. గాంధారి ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను, ఆసుపత్రిలో పారిశుద్ధ్యం తీరును పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలు చేస్తున్నందుకు వైద్యాధికారులను అభినందించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ డాక్టర్ ను నియమించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది వ్యాధులు అధికంగా వ్యాపించే సమయమని సాధారణంతో పోలిస్తే ఈ సమయంలో 20% అధికంగా రోగులు ఈ ఆస్పత్రికి వస్తున్నారు కాబట్టి వైద్యాధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సమయంలో జ్వరం వాంతులు విరేచనాలతో ఎక్కువమంది రోగులు వస్తారని అవసరమైన అన్ని మందులను ముందస్తు స్టాక్ పెట్టుకోవాలని అన్నారు. ఆస్పత్రి మరియు ఆస్పత్రి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన వారికి రక్త మూత్ర పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలని అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ను ఆసుపత్రికి అనుసంధానించి శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ ఏఈ ని ఆదేశించారు, ఆస్పత్రి ఆవరణలో గల పిచ్చి మొక్కలను చెత్త చెత్తారం తొలగించి శుభ్రపరచాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా అదే విధంగా ఆసుపత్రి ఆవరణ చాలా విశాలంగా ఖాళీగా ఉన్నందున వెంటనే వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలను నాటి వాటి సంరక్షణ చేపట్టాలని ఎంపీడీవో రాజేశ్వర్ ను ఆదేశించారు.
వర్షాకాలం కాబట్టి విద్యాలయ ఆవరణలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు ఉంటే పాములు తేళ్లు వచ్చే విద్యార్థులకు హాని చేసే అవకాశం ఉంటది కాబట్టి పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన ఉచిత విద్య భోజన వసతి ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. చివరిగా మండలంలో గల రెవెన్యూ మరియు ఫారెస్ట్ వివాదంలో ఉన్న భూములను రెవెన్యూ మరియు ఫారెస్ట్ అధికారులతో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ రేణుక చౌహాన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ, డిపిఒ, ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎఫ్ఆర్ఓ, ఎంఏఓ జిల్లా మండల అధికారులు, వైద్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ " మాత శిశు " లో కత్తిపోట్లు



కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 24 (జనంసాక్షి) :కరీంనగర్‌లో కలకలం రేపాయి మహేష్ అనే సెక్యూరిటీ గార్డు తన బావ మహేశ్ పై కత్తిపోట్లకు పాల్పడ్డాడు. చొప్పదండి మండలం మల్లాపూర్‌కు చెందిన మహేశ్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. తన చెల్లి శ్రావణి మూడు నెలల గర్భవతిగా ఉంది. అయితే మూడు రోజుల నుంచి తనకు రక్తస్రావం అవుతుండటంతో తన బావ పాలకుర్తి మహేష్ చికిత్స అందించేందుకు శ్రావణిని కరీంనగర్ మాతా శిశు ఆసుపత్రికి తీసుకు వచ్చాడు. శ్రావణికి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు గర్భం నిలిచే పరిస్థితి లేదంటు అబార్షన్ చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని సీరియస్ గా పరిగణించిన మహేశ్ తన బావ అయిన పాలకుర్తి మహేష్ పై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఈ హఠాత్పరిణామాన్ని గమనించి ఆసుపత్రిలో ఉన్న వారు అరిచే లోపే తను కేకలు వేసుకుంటు బయటకు పరిగెత్తారు. కత్తిపోట్లు జరిగిన విషయాన్ని ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## చికిత్స పొందుతూ చిన్నారి మృతి



ముత్తారం జూలై 24(జనంసాక్షి): మండల కేంద్రానికి చెందిన రౌతు రక్షిక (7) చికిత్స పొందుతూ మృతిచెందింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రౌతు రాజు, మౌనికకు కూతురు రక్షిక, కొడుకు రిత్విక్ ఉన్నారు.రక్షిక స్థానిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతుంది.ఆడుతూ పాడుతూ ఉండే రక్షిక ఒకేసారి అనారోగ్యానికి గురికావడంతో హస్పటల్‌కు తీసుకెళ్లడంతో గుండె సంభందిత వ్యాధి ఉందని డాక్టర్లు తెలుపడంతో మెరుగైన చికిత్స కోసం చిన్నారిని హైదరాబాద్లోని నీలోఫర్ హాస్పటల్లో చేర్పించి గత రెండు నెలలుగా తమ శక్తికి మించి చికిత్స అందిస్తున్నారు. గురువారం సాయంత్రం పరిస్థితి విషమించి రక్షిక మరణించిందని తెలిపారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో సుమారు 6 లక్షల వరకు ఖర్చు పెట్టిన చిన్నారి ప్రాణం దక్కలేదని తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.ఎప్పుడు ఆడుతూ పాడుతూ అల్లరిగా తిరిగే రక్షిక చనిపోవడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం పరంగా రక్షిక కుటుంబ సభ్యులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బాబుల్ గావ్ గ్రామాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్



పెద్ద కొడప్గల్ జూలై 24 (జనంసాక్షి): మండలం బాబుల్ గావ్ గ్రామాన్ని గురువారం కామారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చందర్ సందర్శించారు. పాఠశాలను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. తదనంతరం గ్రామస్తులతో సమావేశం కాగా గ్రామస్తులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంఈఓ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఉన్నారు.

## గేదెల కాపరి ప్రమాదవశాత్తు చెరువులో మృతి



ఎడపల్లి, జూలై 24 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల కేంద్రంకు చెందిన పశువుల కాపరి పి మల్లయ్య ( 56 ) గురువారం పశువుల కోసం చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందారు. మండల కేంద్రంకు చెందిన మల్లయ్య పశువుల కాపరిగా జీవనం కొనసాగిస్తుండగా నేడు పశువుల కోసం స్థానిక పెద్ద చెరువులో వాటిని బయటకు రప్పించేందుకు చెరువులోకి వెళ్లగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.

## బిజెపి మేడిపల్లి మండలాధ్యక్షుడు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి





మేడిపల్లి, జూలై 24 (జనంసాక్షి): మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన గోడిసల గట్టయ్య కుటుంబాన్ని బుధవారం రోజున పరామర్శలో భాగంగా బిజెపి మండలాధ్యక్షుడు చిట్యాల సురేష్ బృందం ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చారని దుష్ప్రచారం చేసిన బీజేపీ మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ వ్యాఖ్యలకు నిరసనగా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి బృందం ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు చేసిన తప్పుడు ఆరోపణలకు నిరసనగా ఖండించినట్లు ఓ ప్రకటనలో మండలాధ్యక్షుడు రమేష్ రెడ్డి తెలిపారు.మేడిపల్లి మండలంలో 262 లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు వచ్చాయని కుల ,మతాలకు, పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇట్టి విషయమై చర్చకు తాము సిద్ధమని మేడిపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు చిట్యాల సురేష్ కు సవాల్ విసిరారు. ఇట్టి విషయమై బాధిత కుటుంబాన్ని జనంసాక్షి విలేఖరి క్షేత్రస్థాయిలో పర్యటించి వివరణ అడగగా గతంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకై దరఖాస్తు చేసామని పరామర్శలో భాగంగా బిజెపి నాయకులు కొంతమేరకు ఆర్థిక సహాయం చేశారని తెలిపారు. మేడి పల్లి కాంగ్రెస్ నాయకులు ఏలాంటి పరామర్శ లేకుండానే (గోడిసెల గట్టయ్య) కుటుంబం పై బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలపై గ్రామపంచాయతీ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేయడం సరికాదని బాధిత కుటుంబీకులు నాని తెలిపారు. అనంతరం నవతెలంగాణ చరవాణి ద్వారా మేడిపల్లి మండలం బిజెపి అధ్యక్షులు చిట్యాల సురేష్ ను వివరణ కోరగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి చేసిన సవాలుకు సై అంటే సై అని ప్రతి సవాలును మేడిపల్లి బిజెపి మండలాధ్యక్షుడు చిట్యాల సురేష్ విసిరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై తాను చర్చకు సిద్ధమని అన్నారు. ఏది ఏమైనా పనికి మేడిపల్లి మండలంలో స్థానిక సంస్థల రాజకీయ అలజడి ప్రారంభమైనట్లు రాజకీయవేత్తలు, మండల ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చేపూరి నాగ రాజు, బొంగోని రాజా గౌడ్, లాజర్, రాజేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత



- హుజూరాబాద్ బస్ స్టాండ్ సందర్శన,సమస్యలు పరిష్కరిస్తాం
- ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం
- బండి ట్రాప్‌లో ఈటల,ఈటెల ట్రాప్ లో బండి కాదు, బీజేపీ ట్రాప్‌లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

హుజూరాబాద్, జూలై 24 (జనంసాక్షి) : ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని బస్ స్టాండ్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా బస్ స్టాండ్ లో ఉన్న పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి,పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పెట్టిన తర్వాత ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత టికెట్‌లను ఇచ్చామని,6,800 కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని,ఇదొక చరిత్ర అని అన్నారు. హుజురాబాద్ డిపో పరిధిలో దాదాపు 1,34,02,821మందికి సుమారు 53 కోట్లు ప్రయాణ ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపెట్టింది అన్నారు.

**దళిత బంధు ఆపింది కౌశిక్ రెడ్డి..**

దళిత బంధు విషయంలో కౌశిక్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని,ఉప ఎన్నికల సమయంలో ప్రారంభమైన దళిత బంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గంలో అందరికి ఇవ్వకుండా కౌశిక్ రెడ్డి కుట్రలు చేశారని అన్నారు.ప్రభుత్వ విప్‌గా,ఎమ్మెల్సీగా ఉండి ఆనాడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు.కేవలం ఓట్ల రాజకీయం కోసం వారిని వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోపే దళిత సంఘాల నాయకులకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై పలు దఫాలు చర్చించగా గత జనవరిలో ఫ్రీజింగ్ ఎత్తివేశామని,ప్రభుత్వంలో ఉండి చేయలేక ఇప్పుడు మా ప్రభుత్వం చేస్తుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని,దళితులు ఎవరు అధైర్యపడద్దని,ఆలస్యమైన అర్హులైన ప్రతి లబ్ధిదారునికి దళిత బంధు నిధులు అందజేస్తామని,దళారులను నమ్మి మోసపోవద్దని అని అన్నారు.

**ఇళ్లిస్తాం,ప్రభుత్వ పథకాలను అందరికీ అందజేసేలా కృషి చేస్తా.**

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని,ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మింగుడు పడడం లేదని,అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఇళ్ళు అయినా హుజూరాబాద్ పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు?కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పంచలేదని,ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో 3500 ఇళ్లను మొదటి విడతగా అందజేశామని,బేస్మెంట్ వరకు పూర్తైన ఇళ్లకు డబ్బులు కూడా పడ్డాయని,మొదటి కౌశిక్ రెడ్డి కళ్ళు పెద్దగా చేసి చూస్తే ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు కనిపిస్తాయని అన్నారు.కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరలో మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందిస్తామని అన్నారు.

**బీజేపీ ట్రాప్‌లో కౌశిక్ రెడ్డి..**

బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటల రాజేందర్ మధ్య జరుగుతున్న అంతర్గత పార్టీ విషయాల్లో కౌశిక్ రెడ్డి దూరడం చూస్తే బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడని అందుకే బండి సంజయ్‌కు మద్దతుగా మాట్లాడుతున్నాడని ప్రణవ్ ఆరోపించారు.బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే అని ఎలక్షన్ నుండి చెప్తున్న అని ఇప్పుడు కౌశిక్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే నిజమని తెలుస్తుందని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 మండలాల్లో,2 పట్టణాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని అన్నారు. హుజూరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందనీ చేశారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

నిజాంసాగర్ జూలై 24 (జనంసాక్షి) :

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను నిజాంసాగర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ పుంజుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ



మనోహర్, నరసింహారెడ్డి, ఒంటరి విటల్ రెడ్డి, రమేష్ గౌడ్, వెంకటేశం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నిజామాబాద్ డీసీసీబీలో.. ఏక్ నిరంజన్




◆మేనేజర్ల బదిలీ నిబంధనలు తూచ్ ◆సిఈఓను కాదని బదిలీ చేసిన చైర్మెన్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 25 (జనం సాక్షి) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గల జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లో డీసీసీబీ చైర్మన్ అన్నీ తానే చేస్తూ ఏక్ నిరంజన్ అనిపించుకుంటున్నారు. జిల్లాలో సహకార బ్యాంక్ శాఖల మేనేజర్ల బదిలీ ఇటీవల చేపట్టారు. ఈ నెల 19 వ తేది రాత్రి వరకు సడి సప్పుడు లేకుండా 20వ తేదిన తెల్లవారేసరికి 14 మంది మేనేజర్లను బదిలీ చేశారు. 21న తమకు బదిలీ చేశారని తెలిసి సంబంధిత మేనేజర్లు తలలు బాదుకున్నారు. ఇదంతా ఎందుకంటే డీసిసిబి మేనేజర్లకు మేయిల్ ద్వారా ట్రాన్స్ ఫర్ ల సమాచారం ఇవ్వడమే. బ్యాంకు ఉద్యోగుల నియమని బంధనల ప్రకారం ఉద్యోగుల బదిలీకి వారి నుండి మూడు ఆప్షన్ లను తీసుకోవాలని, వారు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా బదిలీ చేయాలని, కాని రెండేళ్ల తరువాత ఒక్కటే రోజు 14 మంది డిసిసిబి మేనేజర్లను బదిలీ చేసి నియమ నిబంధనలు తుంగలో తొక్కడంతో మేనేజర్లు ఖంగుతిన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కు అనుబంధంగా 63 శాఖ బ్యాంకులు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో 60 నుంచి 70 మంది పని చేస్తున్నారు. మేనేజర్ లుగా వివిధ అనుబంధ శాఖలలో వారు పనిచేస్తున్నారు. గతంలో డిసిసిబి చైర్మన్ గా పనిచేసిన పోచారం భాస్కర్ రెడ్డి హయాంలో చివరి సారిగా భారీగా సిసిబి మేనేజర్ ల బదిలీ జరిగింది. మళ్లీ ఈ నెల 21న బ్యాంక్ మేనేజర్ లను బదిలీ చేశారు. 14 మందిని బదిలీ చేస్తే కనీసం సమాచారం ఇవ్వకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే బ్యాంక్ ఉన్నతాధికారులు బదిలీ చేయాల్సిన మేనేజర్ లను పాలకవర్గం జోక్యం చేసుకోవడంపై ఆరోపణలు ఉన్నాయి. ఇది వరకే బ్యాంక్ ఉద్యోగుల యూనియన్ లో జోక్యం చేసుకోవడమే కాకుండా ఇప్పుడు అధికారులను పాలకవర్గంకు సంబంధం లేకుండా ట్రాన్స్ ఫర్ లు చేయడం ఏమిటని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో జరిగిన సిసిబి మేనేజర్ ఈ బదిలీలు అడప దడప జరుగుతుండగా స్థానిక ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ప్రతినిధుల సిఫారసులతో జరిపారు. ఆనాడు కూడా ఏనాడు బ్యాంక్ సిఇఓకు ఇతర అధికారులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ప్రస్తుతం జరిగిన బదిలీలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పరస్పర బదిలీల మాదిరిగా జరుపడం గమనార్హం. ఇదిలా ఉండగా కొందరు మేనేజర్లు దూర భారం, వయో భారం తో పాటు ఆరోగ్య సమస్యలను పరిగణలోకి తీసుకోని బదిలీలు చేయాలని చాల సార్లు అధికారుల చుట్టు, చైర్మెన్ ల చుట్టు చక్కర్లు కోట్టారు కాని ప్రయోజనం లేకుండాపోయింది. బ్యాంక్ ఉద్యోగుల నియమ నిబంధనల ప్రకారం మేనేజర్ల, ఇతర ఉద్యోగుల బదిలీలు సిఇఓ చేయాల్సి ఉండగా సంబంధం లేకుండా ట్రాన్స ఫర్ లు చేస్తుండటంతో ఉద్యోగులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు. ఉద్యోగులను రాజకీయంగా వాడుకోవడానికి, తమకు నచ్చిన వారికి, సామాజికంగా తమ వారికి ప్రాధాన్యత ఇస్తు అప్రాధాన్యత ప్రాంతాలకు బదిలీలు చేశారని మరికొందరు వాపోతున్నారు. ఈ విషయంపై అధికారులను సంప్రదిస్తే తాము నిమిత్త మాత్రులమని, పాలక వర్గాన్ని సంప్రదించాలని సమాధానం చెబుతున్నారు. పాలకవర్గంను విషయంపై అడిగితే తమకు సమాచారం లేదని చైర్మెన్ ను అడుగాలని కోరడంతో మేనేజర్ లు లబోదిబో మంటున్నారు. తమ గోడు ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక సతమత మౌతున్నారు.



## శ్రీచైతన్య పాఠశాలకు అనుమతుల్లేవ్

### కామారెడ్డి డీఈవో రాజు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 25 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని వీక్లీ మార్కెట్ వద్ద శ్రీచైతన్య స్కూల్ కు లేవని, అనుమతులు లేకుండానే ప్రారంభించారని కామారెడ్డి జిల్లా విద్యా శాఖాధికారి రాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నర్సరీ నుంచి 7వ తరగతి వరకు క్లాసుల నిర్వహణకు అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనను తిరస్కరించామన్నారు.

హైకోర్టు ఆదేశాల మేరకు పాఠశాల ప్రతినిధులు చేసిన అభ్యర్థనను పునఃసమీక్షించిన అనంతరం డీఈవో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2025%-%26కు గాను అనుమతుల కోసం గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు చేశారని, 2022లో ఫారం%-%ఏ ఆధారంగా 2025%-%26కి అనుమతి చట్టపరంగా సాధ్యం కాదన్నారు. దరఖాస్తులో సమర్పించాల్సిన పలు డాక్యుమెంట్లు జత చేయని కారణంగా అనుమతి ఇవ్వడం లేదని ప్రొసీడింగ్ జారీ చేశారు. పాఠశాల భవనం నిర్మాణ దశలో ఉందని, తరగతులు నిర్వహించడానికి అనుకూలంగా లేదన్నారు. 2022 అక్టోబర్లో చెల్లించిన చలాన్కు గడువు ముగిసిపోయిందన్నారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని స్కూల్కు 2025%-%26 విద్యా సంవత్సరానికి గుర్తింపు ఇవ్వలేమని చెప్పారు. తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

## బనకచర్ల జల దోపిడిని వివరించిన మాజీరాష్ట్ర బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాజోజుల శివ

**సుల్తానాబాద్,జూలై 24 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ జలదోపిడి బనకచర్ల ప్రాజెక్టుపై గురువారం స్థానిక వైశ్య భవన్లోజరిగిన సమావేశంలో బిఆర్ఎస్పి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి రాజోజుల శివబి ఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా రాజోజు ల శివ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బనకచర్ల జల దోపిడి విధానంపై ప్రజల్ని చైతన్యం చేస్తానన్నారు. తెలంగాణకు రావలసిన నీటి వాటా తేల్చేంతవరకు బి ఆర్ఎస్ నాయకులు



కార్యకర్తలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వి జిల్లా నాయకులు గాజుల అరుణ్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి ఉన్నవారు పోషకాహారం తీసుకోవాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 25 (జనం సాక్షి) :** క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ లో టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా టిబి పేషెంట్స్ కు కిట్స్ ఇచ్చిన దాతలకు సన్మానం చేసి సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు. అలాగే స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలన్నారు. క్షయ వ్యాధి లేని నిజామాబాదు నిర్మాణానికి అందరి సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలియన్ చింగతోని, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.రాజశ్రీ, టిబి అధికారిణి డాక్టర్ అవంతి, టిబి కోఆర్డినేటర్లు రవిగౌడ్, లక్ష్మణ్, నిజామాబాదు రైస్ మిల్లర్ అసోసియేషన్, ఎల్ పీ జి గ్యాస్ అసోసియేషన్, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ మరియు రెడ్ క్రాస్, సొసైటీ వారు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పాల్వంచ వాగును సందర్శించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 24 (జనం సాక్షి)** అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు.గురువారం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాచారెడ్డి మండలంలోని పాల్వంచ వాగు ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది.జిల్లాలో కురుస్తున్న వర్షాల వలన నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.ఇలాంటి సమయంలో జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు, వాగుల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున అందరు అందుబాటులో ఉండే విధంగా ఇప్పటికే సూచించడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.



# పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు ఘన సన్మానం



**సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను శాలువాలతో ఘనంగా సత్కరించి, నగదు పారితోషికాన్ని అందజేశారు. గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 2025 మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో, ప్రభుత్వ పాఠశాలలో చదివి, మండలంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన బి.గాయత్రి, డి.లక్ష్మీ ప్రసన్న, ఎం.సింధుజ లకు వలస నీలయ్య మరోసారి తన దాతృత్వాన్ని ప్రదర్శించి తన సొంత డబ్బు ఆరువేల నగదు పారితోషికాన్ని క్లబ్ ప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ,అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థినులను స్ఫూర్తిగా తీసుకొవాలని, విద్యార్థులు వాస్తవిక, నిర్మాణాత్మక లక్ష్యాలను నిర్దేశించుకుంటు, సమయాన్ని సమర్థంగా వినియోగించుకొని పట్టుదలతో వాటిని సాధించుకోవడం కోసం అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. అలాగే విద్యను కష్టంగా భావించకూడదని, ఇష్టంతో చదివినప్పుడు అద్భుతాలు సృష్టించగలరని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మండల విద్యాధికారి రాజయ్య మాట్లాడుతూ,ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కొరకు అనేక రకాలుగా తోడ్పాటునందిస్తుందని, పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే సమాజానికి లయన్స్ క్లబ్ ద్వారా అవసరార్థులకు అనేక రకాల సేవలు అందించడం అభినందనీయమని కొనియాడుతూ,లయన్స్ క్లబ్బుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో–ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో–ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, క్లబ్ ఉపాధ్యక్షులు పూసాల సాంబమూర్తి, కోశాధికారి తమ్మనవేణి సతీష్, పిట్టల వెంకటేశం, మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అధ్యాపకులు సతీష్, సారయ్య, విద్యార్థినీ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితురాలికి జైలు, జరిమాన

**వేములవాడ, జులై 24 (జనంసాక్షి):** హత్యాయత్నం కేసులో నిందుతురాలికి 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ.1000/– జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ గురువారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట్ మండలం నారాయణపూర్ కు చెందిన కోనేటి రవి,రాజమని దంపతుల కూతురు ప్రేమలత ప్రేమ వివాహం చేసుకోవడానికి బొర్రోజు జనార్దన్ కూతురు సహకరించిందనే అనుమానంతో తిప్పపూర్ వార్డ్ వేములవాడకు చెందిన బొర్రోజు జనార్దన్ ఇంటికి వచ్చిన కోనేటి రవి భార్య రాజమని బొర్రోజు జనార్దన్ కూతురితో మాట్లాడతానని నమ్మించి బిల్డింగ్ పైకి తీసుకెళ్లి కిందకు తోసేసి చంపడానికి ప్రయత్నం చేయగా బొర్రోజు జనార్దన్ కూతురికి తీవ్ర గాయాలు కాగా బొర్రోజు జనార్దన్ 2020 న వేములవాడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ మాలకొండ రాయుడు కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారి అయిన సి.ఐ వెంకటేష్ దర్యాప్తు అనంతరం కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లు కోర్టు లో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి వాధించగా కేసు పూర్వపాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాధవ్ నిందుతునికి 3 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ టౌన్ సి.ఐ వీర ప్రసాద్ తెలిపారు.పైకేసులో నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు ఎస్.ఐ మాలకొండ రాయుడు,అప్పటి సిఐ వెంకటేష్,ప్రస్తుత సి.ఐ వీర ప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి, సిఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, సీఎంఎస్ కానిస్టేబుల్ మధుసుదన్, కోర్ట్ కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

**రాజన్నకు కోడెమొక్కు చెల్లించిన బిఆర్ఎస్ శ్రేణులు**

**బాలింతలకు కేసీఆర్ కిట్ అందజేత**

**వేములవాడ, జులై 24 (జనంసాక్షి):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వేములవాడ రాజరాజేశ్వర స్వామికి కోడెమొక్కు చెల్లించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చల్మెడ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గిఫ్ట్ ఎ స్మైల్ లో భాగంగా బాలింతలకు 200 ల కెసిఆర్ కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా బాలింతలు మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన సందర్భంగా కెసిఆర్ కిట్లను అందజేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం లోకి రావడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నాయకులు నరాల దేవేందర్, వాసాల శ్రీనివాస్, నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ప్రేమ్ చారి, మల్లేశం, వెంకట్ రెడ్డి, ముద్రకోల వెంకన్న, కొండ కనుకయ్య, సుంకపాక రాజు, రవిచంద్ర గౌడ్, కమలాకర్ రెడ్డి, అంజద్ పాషా, పర్వేజ్, ఉమర్, రఫీ, పోతు అనిల్ కుమార్, మంత సందీప్, సాయి పటేల్, మిద్దె వినీత్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ దిశ దశ నిర్దేశకులు కేటీఆర్

**◆ అంగరంగ వైభవంగా ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు**





సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) : బిఆర్ఎస్ పార్టీ,దిశ దశ నిర్దేశకులు కేటీఆర్ అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని,స్థానిక వైశ్య భవన్లో కేక్ కట్ చేసి ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీని తన మేధాశక్తితో నడిపిస్తున్న గొప్ప ఆలోచనపరుడు కేటీఆర్ అని కొనియాడారు. కెసిఆర్ తనయునిగా తన వారసత్వ రాజకీయాలను పునికి పుచ్చుకొని ప్రతిపక్షాల గుండెల్లో నిద్రపోతున్న కేటీఆర్ రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కేటీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన గొప్ప నాయకుడని, రాష్ట్రానికి ఎన్నో ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చారని స్పష్టం చేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు సిరిసిల్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా రాష్ట్రంలో ఐటి పరిశ్రమలు నెలకొల్పి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. ఐటి పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ తనదైన శైలిలో తన శాఖ నిర్వహణను నిర్వహించి నిత్యం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని దాసరి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. కేటీ ఆర్ నాయకత్వంలో బి ఆర్ఎస్ పార్టీ బలోపేతం అవుతుందని దాసరి మనోహర్ రెడ్డి తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీ బాణాశాంచ పేల్చిసంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు కాసర్ల అనంతరెడ్డి, పాల రామారావు, సీనియర్, బి ఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు సూర శ్యామ్, మాజీ సర్పంచ్ మోరపల్లి మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, యువ నేత,పురం రమణ,బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు దీకొండ భూమేష్, యూత్, మండల అధ్యక్షులు గుడుగుల సతీష్,మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, రాజు, బోయిని రాజమల్లయ్య, కన వేనసతీష్, మొల్గూరి అంజయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్లు కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, పసర్ల సంపత్, విద్యార్థి నాయకులు రాజోజు ల శివ,ఆరెపల్లి సరేష్, కర్రె కుమార్, మైలారం నారాయణ, తిప్పారపు దయాకర్, ఆరేపల్లి ఇలా రావు, అనుమాల బాపూరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు శంకర్, గందె మల్లికార్జున్, సాజిత్, వేయికళ్ల నరేందర్, బోగిరి రాజేందర్, తో పాటు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పట్ల పటిష్ట చర్యలు

**◆భారీ వర్షంలో సైతం పారిశుద్ధ్య పనుల నిర్వహణ ◆ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**



**సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) :** గత రెండు రోజులు నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి కాలనీలో వరద నీరు చేరకుండా ముందస్తు చర్యలు చేపట్టామని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పేర్కొన్నారు , బుధవారం వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించి ఇళ్లలోనికి వరద నీరు రాకుండా జెసిబి ని ఏర్పాటు చేసి కచ్చ డ్రైన్ ద్వారా వర్షం నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని,ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తెలిపారు.భారీ వర్ష సూచన ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వార్డులలో వార్డు ఆఫీసర్స్ తో కలసి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్నామని,ప్రజలు ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి,తమ ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మెయిన్ రోడ్లలో గాని వార్డులలో గాని వరదనీరు చేరకుండా శానిటేషన్ పట్ల పటిష్ట చర్యలు చేపట్టామని,నిండు వర్షం లో సైతం పారిశుధ్య నిర్వహణ కొనసాగుతుందని , పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని , పేర్కొన్నారు .అదేవిధంగా స్థానిక 10వ వార్డు లో తడి పొడి చెత్త పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చెత్తను రెండు డబ్బాలలో వేరు చేసి వార్డు లోకి వచ్చే స్వచ్ఛ ఆటో లకు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,తోపాటు శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్ నారాయణ, వనజ, బిల్ కలెక్టర్ కృష్ణ, శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్ ,రాజ్ కుమార్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గోరింటాకుతో ఆరోగ్య ప్రయోజనాలు

- ఆల్ఫోర్స్ లో గోరింటాకు సంబరాలు
- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) :** ఆషాడ మాసంలో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గోరింటాకుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాల లో విద్యార్థులచే గోరింటాకు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గోరింటాకు వేడుకలను ప్రతి ఆషాడ మాసంలో మహిళలు ఎంతో ఇష్టంగా జరుపుకుంటారని, గోరింటాకుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలతో పాటు కాళ్లు, చేతులు అందంగా ఉంటాయన్నారు. వర్షాకాలంలో వానలతో వాతావరణం చల్లబడ్డ శరీరంలో వేడి అలాగే ఉంటుందని గోరింటాకుతో శరీరంలో వేడిని తగ్గించే గుణం ఉంటుందన్నారు.విద్యార్థినిలు ఒకరికొకరు చేతులకు గోరింటాకు పెట్టుకొని మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

### శంబుని కుంట మత్తడి పునరుద్ధరణలో

## స్వయంగా అధికారులతో కలిసి, పాల్గొన్న గుర్రాల మల్లేశం

**సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని పూసాల శంభునికుంట మత్తడి గతంలో ధ్వంసం కాగా, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు, పూసాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశం తదితరులు అధికారులకు వినతిపత్రం అందజేయడంతో, స్పందించిన ఇరిగేషన్ అధికారులు గురువారం శంభుని కుంట మత్తడి పునరుద్ధరణ పనులు ప్రారంభించగా, గుర్రాల మల్లేశం స్వయంగా ఉండి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం మాట్లాడుతూ, కొంతమంది శంభుని కుంట మత్తడిని ధ్వంసం చేసి కబ్జాకు పాల్పడ్డారని, తద్వారా మత్స్యకారులకు, ప్రజలకు తీవ్ర అన్యాయం, ఇబ్బందులు జరగనుండడంతో అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ఇరిగేషన్ అధికారులు స్పందించి తిరిగి శంభునికుంట మత్తడిని పునరుద్ధరించడం సంతోషంగా ఉందన్నారు. చెరువులు కుంటలు ఎఫ్ టి ఎల్ భూములని, ప్రజలకు అందరికీ సంబంధించినవని, చెరువులు కుంటలు కబ్జాకు పాల్పడిన ధ్వంసం చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని గుర్రాల మల్లేశం హెచ్చరించారు. ఇంకా అక్ర మణలకు గురైన చెరువు కుంటలపై దృష్టి సారించి, తెలంగాణ రాష్ట్ర చెరువుకుంటల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని గుర్రాల మల్లేశం స్పష్టం చేశారు.



## బనకచర్ల పై ఉద్యమానికి సిద్ధం కండి.. తెలంగాణ నీటి వాటా తేల్చాల్సిందే..!

- ◆ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి..!
- ◆ కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాల్ని గడపగడపకు ప్రచారం చేయాలి
- ◆ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఒ రిగబెట్టింది ఏమీ లేదు
- ◆ఎక్కడా మహిళలు కోటీశ్వరులు కాలేదు
- ◆ విలేకరుల సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ధ్వజం



**సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) :** తెలంగాణకు రావలసిన నీటి వాటా తేల్చాలని లేకుంటే, బనకచర్ల ఉద్యమం తప్పదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సన్నద్ధం కావాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సూచించారు. గురువారం బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మ దినోత్సవం సందర్భంగా స్థానిక వైశ్య భవన్ లో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అనంతరం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బనకచర్ల విషయంలో తెలంగాణకు రావలసిన నీటి వాటా ఇవ్వకుండా, ఏపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి బనకచర్ల టు జరుగుతున్న అన్యాయంపై ఎందుకు నిలదీయడం లేదని విమర్శించారు. తెలంగాణకు రావలసిన నీటి వాటా కొరకు అసెంబ్లీలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తో పాటు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ కు రావలసిన నీటి వనరులను అడ్డుకుంటే బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఉన్నతులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లిస్ట్ తీసుకొని అన్ని గ్రామాలలో ప్రజలకు వివరించాలని సూచించారు. చేసేది కొంచమైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్భాటం ఎక్కువ చేస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్తారని దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగులను ఆదుకుంటామని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇంతవరకు ఏ ఒక్క నిరుద్యోగికి రాజు యువ వికాస పథకాన్ని అందించలేదని దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీల పేరుతో రాజకీయం చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, పేర్కొన్నారు. గత పది సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా మాజీ సీఎం కేసీఆర్ తీర్చిదిద్దారని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ రైతు భరోసా రైతు బీమా వంటి పథకాలు కూడా నిర్వీర్యం అవుతున్నాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ వాటా నీటి వనరుల జలదోపిడి నీ అరికట్టి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడడం లేదని, మంత్రివర్గంలో ఎందుకు చర్చించడం లేదని విమర్శించారు. తెలంగాణ నీటి వాటా రాకుంటే మరో బనకచర్ల ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నామని పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు కాసర్ల అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ పాల రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి,విద్యార్థి జేఏసీ సీనియర్ నేత మాజీ ఎంపీటీసీ సభ్యులు సూర శ్యామ్, బోయిని రాజమల్లయ్య, యూత్ మండల అధ్యక్షులు గుడుగుల సతీష్, మాజీ సర్పంచ్ మోరపల్లి మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శీలం శంకర్, మాజీ కౌన్సిలర్లు కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, పసడ్ల సంపత్, తిప్పారపు దయాకర్, క్యా దాసి చంద్రమౌళి, అనుమాల బాపూరావు, ఆరేపల్లి సరేష్, దీ కొండ భూమేష్, మైలారం నారాయణ, రాజోజు ల శివ, గాజుల అరుణ్, మాజీ సర్పంచులు శ్రావణ్ కుమార్, రాజు, గందె మల్లికార్జున్, సాజిద్, కర్రె కుమార్, ఉల్లంగుల శ్రీనివాస్,తో పాటు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన



**ఎల్లారెడ్డిపేట, జూలై 24, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ పిహెచ్‌సిలో, ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ సారియా అంజూం ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగాంలో భాగంగా ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్వైజర్ మహిపాల్ మాట్లాడుతూ షుగర్, క్యాన్సర్, బిపి, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునేవారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయన్నారు. క్షయ లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం ఉన్న వారు తెమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సారియా అజూం సూచించారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో 110 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 9 మంది అనుమానితుల నుండి తెమడ నమూనాలను సేకరించి ల్యాబ్‌కి పంపించమన్నారు. 12 మంది సింటిమేటిక్ వారిని ఎక్స్‌రే కోసం సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్‌కి రెఫర్ చేశామన్నారు. అందులో క్షయవ్యాధి నిర్ధారనైన వారికి 6 నెలల పాటు పూర్తి గా ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు. నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000 రూపాయలు పౌష్టికహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఏ బాబు, హెచ్‌ఎస్ పద్మ, హెచ్ఐవి కౌన్సిలర్ సురేష్, ఎల్‌టి ప్రకాశ్, ఎంఎల్‌హెచ్ స్నేహ, చైతన్య, ఏఎన్‌ఎంలు పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, జూలై 24,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాజీ జడ్పిటిసి కార్యాలయంలో మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజవకర్గ శాసన సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో కేటిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేటిఆర్ ఆయురరాగ్యోలతో ఉండాలని వేడుకున్నారు. లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయంలో దేశంలో ఎక్కడ లేనివిధంగా గొప్ప కార్యక్రమం గిఫ్ట్ ఏ స్మైల్ ప్రారంభించి గ్రామాల్లో ఉన్న పేద మహిళలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవమైనప్పుడు పిల్లలు, తల్లి ఆరోగ్యంగా ఉండి బావిభారత పౌరులుగా ఎదుగాలని గొప్ప ఆలోచనతో కేసీఆర్ కిట్టు అనే పేరుతో అందరికి ఇవ్వడం జరిగిందన్నారు. 18 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను తుంగలో తొక్కి, పిల్లల, తల్లుల, బాలింత భవిష్యత్తులను పరిగణలోకి తీసుకోకుండా కేసీఆర్ పేరు ఉందని ఆ కిట్టును నిషేదించడం జరిగిందన్నారు. కేటిఆర్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ వారికి కనువిప్పు కలిగేలా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 475 కేసిఆర్ కిట్లు పంపిణి చేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు తన సొంత హరిదాస్‌నగర్ గ్రామంలో గ్రామస్తులతో కలిసి మాజీ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలతో కేక్ కట్ చేయించి పలువురికి కేసిఆర్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, నాయకులు అందె సుభాష్, కొండ రమేష్‌గౌడ్, గుండారపు కృష్ణారెడ్డి, హసన్, పిల్లి కిషన్, అందె సురేష్‌లు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపొందించడంలో భాగస్వాములు కావాలి..

### - రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :** నగరంలో కాలుష్య నివారణకు మొక్కల పెంపకమే పరిష్కారమని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం గోదావరి ఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు.ఈ సంధర్భం గా ఆయన మాట్లాడుతూ నగరంలో పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. కాగా వంద రోజుల ప్రణాళికలో భాగంగా చంద్రశేఖర్‌నగర్‌లో చెత్త జమయ్యే ప్రాంతా లను పరి శుభ్రం చేసి ముగ్గులు వేసి పరిసర ప్రాంతాల ప్రజలకు బయట చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని అవగాహన కల్పించారు. హనుమాన్‌నగర్‌లోనూ ఇంటింటికీ తిరుగుతూ తడి చెత్త ,పొడి చెత్త వేరు చేయడం,చెత్త రీ సైకిలింగ్ పై అవగాహన కల్పించారు. మల్లిఖార్జున్‌నగర్‌లో పెద్ద కాలువలో పూడిక తొలగించే పనులు చేపట్టారు.కెసిఆర్‌కాలనీలో పిచ్చిచెట్లు,తుప్పలు తొలగించారు. వేర్వేరుగా నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, డిఇ. షాభాజ్, ఎఇ తేజస్విని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్, అధ్యాపకులు మంథని శ్రీనివాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగ భూషణం, మెప్మా సిఓ ఊర్మిళ, వార్డు అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి..

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ




**ఎల్లారెడ్డిపేట, జూలై 24,(జనంసాక్షి) :** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా గురువారం ఎల్లారెడ్డిపేట మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు మెమోరాండం సమర్పించడం జరిగిందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఉపాధ్యాయులు తెలిపారు. విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలన్నారు. జివో నెం. 25ను సవరించాలని, ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను సత్వరమే విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలన్నారు. జీవో 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎల్లారెడ్డిపేట తహశీల్దార్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో యూపిఎస్‌సి నాయకులు ప్రవీణ్, లక్ష్మణ్ నరేష్, సుధాకర్‌రెడ్డి, అంజ్య, సంపత్, విష్ణు ప్రసాద్, ఎండి షఫీ, ప్రశాంత్ కుమార్, రామచంద్రం, రాజు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి..

◆ రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం..



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక కళ్యాణ్‌నగర్‌లోని శ్రీఆపిల్ కిడ్స్ పాఠశాలలో గురువారం నిర్వహించిన విద్యార్థుల క్యాబినెట్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి జింక మల్లేశం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అంతకుముందు ఎంఈఓకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.విద్యార్థులకు లీడర్షిప్ బ్యాడ్జీలు అందజేశారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని, రానున్న కాలంలో విద్యార్థుల చేతులలో దేశ భవిష్యత్తు ఉందని అన్నారు.ఉపాధ్యాయులు బోధించిన విద్యను విద్యార్థులు అలవర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని,సమాజాన్ని సన్మార్గంలో తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, జెండాలను అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గాలి సునీత, ఇంచార్జ్ అరుణ, వైస్ ప్రిన్సిపల్ ఫర్జానా, సుస్మిత, పీఈటీ ఎం.సుదేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



**రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని, అధిక ఫీజుల వసూళ్లను నియంత్రిచాలని, విద్యా హక్కు చట్టం తక్షణమే అమలు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం డిమాండ్ చేశారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గోదావరిఖని, జనంసాక్షి**